
డిసెంబర్- 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



జోహార్ చెన్నుపాటి లక్ష్మయ్య




## యుటియఫ్ 44వ రాష్ట్ర కౌన్సిల్

2018 డిసెంబర్ 8,9 తేదీలు

## యుటియఫ్ బలపర్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు

ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

ప్రజాస్వామ్య హక్కుల కోసం
ప్రభుత్వరంగ పరిరక్షణకోసం

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి



శ్రీ ఇళ్ళ వెంకటేశ్వరరావు గారికి (ఐ.వి.)

మీ మొదటి ప్రాధాన్యత

1

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారికి

ఓటు వేసి గెలిపించ ప్రార్థన




ఉపాధ్యాయ సమస్యలపై విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం చేస్తున్న ఫ్యాప్టో నాయకులు


గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం


పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌తో చర్చలలో పాల్గొన్న ఫ్యాప్టో నాయకులు


ఇహెచ్‌ఎస్‌పై చర్చలలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



రాష్ట్ర కౌన్సిల్ సమావేశం


యుటియఫ్ నూతన కమిటీ


ఆడిట్ కమిటీ


ఎమ్మెల్సీ ఎన్నికల విరాళం ఇస్తున్న
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఫ్యామిలీ



రాష్ట్ర కౌన్సిల్‌కు ఆతిథ్యం ఇచ్చిన కృష్ణా జిల్లా శాఖ & కార్యకర్తల అభినందన సభ

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

డిసెంబర్ – 2018

సంపుటి-44 సంచిక : 12



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

| | |
|---|---|
| పి.బాబురెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| షేక్ సాబ్జీ | సంపాదకవర్గ సభ్యులు |
| కె.సంజీవరెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| యం.వెంకటేశ్వరరెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| చెన్నుపాటి స్మృతులు.... | - 05 |
| 44వ రాష్ట్ర కౌన్సిల్ ..... | - 07 |
| ఆర్‌బిఐపై మోడీ ప్రభుత్వ దాడులు | - 11 |
| యుటియఫ్ బలపరచిన పిడిఎఫ్ ..... | - 12 |
| తరగతి నియంత్రణ | - 14 |
| నేషనల్ ఎచీమ్‌మెంట్ సర్వే | - 15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 18 |
| జిల్లా కౌన్సిల్ సమావేశాలు | - 19 |
| రాష్ట్ర కౌన్సిల్ చిత్రమాలిక | - 21 |
| సదస్సులు - సమావేశాలు | - 27 |
| నిరసనలు - ధర్నాలు | - 33 |
| ఫ్యాప్టో ధర్నాలు | - 36 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 40 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.**346402010025027**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# మతోన్మాదులకు చెంపపెట్టుగా ఎన్నికల ఫలితాలు

సార్వత్రిక ఎన్నికలకు కొద్దినెలల ముందుగా రాజకీయ పార్టీలు, మీడియా సెమీ ఫైనల్స్‌గా భావించిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అనేక ఆసక్తికరమైన విషయాలు బయటకు వచ్చాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మిజోరాంలలోను, ముందస్తు ఎన్నికలుగా తెలంగాణాలో ఎన్నికలు జరిగాయి. ఉత్తర భారత రాష్ట్రాలు- మూడు, ఒక దక్షిణ భారత రాష్ట్రం, ఒక ఈశాన్య భారత రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు సహజంగానే ప్రజానీకంలో ఆసక్తినిరేపాయి.

రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో బిజెపి ఓడిపోవడం, మిజోరాంలో ప్రవేశించ డానికి చేసిన ప్రయత్నం ఫలించకపోవడం, తెలంగాణాలో అప్పటికే ఉన్న స్థానాలను కోల్పోవడం మతతత్వ శక్తులకు చెంపపెట్టులాంటిది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రైతులలో ఆగ్రహావేశాలకు కారణమయ్యాయి. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు, పెట్రోల్ ధరల పెంపు తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాలనే ప్రయత్నాలు తీవ్రంగా బెడిసికొట్టాయి. ప్రశ్నించేవారిని దేశ ద్రోహులుగా చిత్రీకరించే వైనం, తినే ఆహారాన్ని సైతం మతతత్వానికి ముడిపెట్టటం వంటి అంశాలను ప్రజలు వ్యతిరేకించారు. రాజ్యాంగ వ్యవస్థలను, స్వయంప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తున్న విధానం ప్రజలు హర్షించలేకపోయారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, కేంద్ర ప్రభుత్వంలో వెలుగులోకి వస్తున్న కుంభకోణాలు ప్రజలను ఆలోచింపజేశాయి. పేద మధ్యతరగతి వర్గాలను దెబ్బతీస్తూ కార్పొరేట్ శక్తులతో అంటకాగుతున్న విధానాన్ని ప్రజలు నిరసించారు. ప్రజా సొమ్మును దోపిడి చేస్తున్నవారికి, బ్యాంకు ఋణాలు ఎగ్గొట్టి పారి పోతున్న బడా పారిశ్రామికవేత్తలకు కేంద్రం అందిస్తున్న అండదండలను ప్రజలు ఛీత్కరించుకున్నారు.

తాము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని, తాము చేసింది తప్పు అనే చెప్పేవారు దేశద్రోహులని అహంభావ ధోరణితో ప్రచారంచేసిన పాలకులకు గుణపాఠం చెప్పారు. కనీస ప్రజాస్వామిక విలువలు పాటించకుండా పెత్తందారీ పోకడలు పోతే సహించమని ప్రజలు తీర్పు చెప్పారు.

ఈ ఫలితాలు కేవలం పాలక పార్టీలకేకాదు అన్నింటికి ఒక దిశానిర్దేశం చేసాయి. ప్రజాతంత్రవాదులు మరింత జాగురూకతతో వ్యవహరించాలని సూచించాయి. రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో వామపక్షాలకు సీట్లు పెరగకపోయినా ఓట్లు పెరగటం గమనించాల్సిన విషయం. తెలంగాణలో మహాకూటమి ఏర్పడినా తెరాస తిరిగి విజయం సాధించింది. బి.ఎల్.ఎఫ్. లాంటి కూటముల శక్తి సరిపోలేదు.

ఈ ఎన్నికల ఫలితాలు మొత్తం మీద మతవాద భావోద్వేగాలు రెచ్చగొట్టే పన్నాగాలు ఎల్లకాలం పనిచేయవని ఋజువు చేశాయి. లౌకిక శక్తులు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని తెలియజేశాయి. ☯



# జాతీయం అంతర్జాతీయం



సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి

### విద్యా వ్యవస్థ పునర్నిర్మాణానికి ఢిల్లీ ప్రభుత్వం ముందడుగు

స్కూళ్ళ ఆధునీకరణ, మేనేజ్‌మెంట్ వైఫల్యం, టీచర్లకు ప్రేరణ, విద్యార్థులకు ఆసక్తికర బడిపరిస్థితులు లేకపోవడంతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగం పతనావస్థలో ఉంది. ఈ సంగతులు ప్రపంచ బ్యాంకు తో సహా అనేక రిపోర్టులు చెప్పినా ప్రభుత్వాల చెవికెక్కలేదు. కానీ ఢిల్లీ ప్రభుత్వం స్పందించింది. బడ్జెట్లో ఏకంగా 26 శాతం (13,997) కోట్లు విద్యకు కేటాయించింది. 2750 ప్రభుత్వ స్కూళ్లు వుండే ఢిల్లీలో, ప్రతి పిల్లవాడి చదువుకై సంవత్సరానికి 56 వేల ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. పాఠశాలలను ఇంటర్నేషనల్ స్కూళ్ల లాగా – ఆటస్థలాలు, క్లాస్ రూమ్ లు, స్విమ్మింగ్ పూల్స్ తో ఆధునీకరించింది. 1000 మంది టీచర్లను ఫిన్లాండ్, సింగపూర్‌కి పంపించి శిక్షణ ఇప్పించారు. 220 మంది టీచర్లకు ముంబైయి, బెంగుళూరు, జైపూర్ లాంటి దగ్గర అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇప్పించారు. వీరి ద్వారా 45 వేల మంది టీచర్లకు గత రెండేళ్లుగా శిక్షణ ఇస్తున్నారు. "ప్రతి పిల్లవాడు చదవగలడు" అనే నినాదంతో సెప్టెంబర్ 5 నుండి నవంబర్ 14 వరకు 35 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. "ప్రైవేట్ స్కూల్ కంటే ఉన్నతంగా ప్రభుత్వ స్కూలు ఉండాలనేది మా లక్ష్యం" అని విద్యాశాఖ మంత్రి సిసోడియా ప్రకటించారు. 40 సంవత్సరాల రిక్షా కార్మికుడు రోషన్ లాల్ "డబ్బుల్లేక నా బిడ్డను ప్రభుత్వ బడికి పంపేవాడిని. ఎంతోకొంత చదువైనా రాకపోదా అని అనుకునేవాడిని. కానీ ఈ రోజు ప్రభుత్వ స్కూల్స్‌లో వచ్చిన మార్పు చూస్తే చాలా సంతృప్తిగా ఉంది. నా బిడ్డకు చదువు చెప్పే టీచర్లు విదేశాల్లో శిక్షణ పొందిన వారు కావడం ఎంత గొప్ప సంగతి" అని చెప్పుకొచ్చాడు. భళీ! కేజ్రీవాల్!

### పడిపోతున్న బిజెపి గ్రాఫ్

నోట్ల రద్దు, జిఎస్టి, నిరుద్యోగం పెరగడం, గోవుల పేరుతో హత్యలు, వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యం లాంటి వాటికి కారణమైన బిజెపి ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుంది. 2019 ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా ప్రచారం పొందిన ఈ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో అధికారం కోల్పోయింది. గతంలో బిజెపి అధికారంలోకి రావడానికి ఈ మూడు రాష్ట్రాల పార్లమెంటు స్థానాలే చాలా కీలకమైనవిగా బిజెపికి ఉన్నాయి. అమిత్‌షా ఎత్తులు, మోడీ జిత్తులు ప్రజల అసహనం ముందు పని చేయలేదు. ఒకవైపు నోట్ల రద్దు, జిఎస్టీ గాయాలు సలుపుతుంటే కొత్తగా రిజర్వు బ్యాంక్ సి.బి.ఐ లలో ప్రభుత్వ జోక్యం ప్రజల్ని కలవరపరిచింది . ఈ నేపథ్యంలో రామమందిర నిర్మాణం దేశభక్తి లాంటి సెంటిమెంట్లు రెచ్చగొట్టినా ఫలించలేదు. ప్రజాస్వామ్యంలో గెలవడంతో విర్రవీగి పోతే ఎలా ఉంటుందో ఈ ఫలితాలు మరోసారి రుజువు పరిచాయి. వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం లాంటి సమస్యలకు పరిష్కారం చూప లేకపోతే గల్లంతయ్యే స్థితి పాలక పార్టీల ముందుకు వచ్చేసింది.

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఊర్జిత్ పటేల్ రాజీనామాతో ఇచ్చిన షాక్, ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద సుబ్రమణ్యం, సభ్యుడు సుజిత్ బల్లా, నీతి అయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా రాజీనామాలు మునిగిపోతున్న బిజెపి పడవకు సంకేతాలు.

### ఓపెక్ నిర్ణయంతో పెరగనున్న పెట్రోల్ ధరలు

మన దేశంలో 80 శాతం క్రూడ్ ఆయిల్ వినియోగం దిగుమతి ద్వారానే జరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ రేట్ల ఉత్థాన పతనాలు మనదేశ పరిస్థితుల్ని కుదుపులకు గురిచేస్తున్నాయి. ఇటీవల ఓపెక్ (OPEC–ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్పోర్టింగ్ కంట్రీస్) ఆయిల్ ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించింది. దీంతో డిమాండ్ పెరిగి క్రూడ్ ఆయిల్ రేట్లు పెరగనున్నాయి. దిగుమతి మీద ఆధారపడ్డ మన దేశానికి విదేశీ మారక ద్రవ్యం( డాలర్) అవసరత పెరిగి రూపాయి పతనానికి దారితీస్తుంది. అప్పుడు ఆయిల్ ధరలు మరింత పెరుగుతాయి. తద్వారా అనేక ఉత్పాదకాల రేట్లు పెరుగుతాయి. సామాన్యుడి జీవితం మరింత దుర్భరమవుతుంది.

మన ప్రభుత్వం ఆయిల్ దిగుమతులపై సుంకాలు తగ్గించి కార్లు బంగారం లాంటి వాటిపై సుంకాలు పెంచితే కాస్త పరిస్థితి దిగజారకుండా ఉంటుంది. కానీ కార్లు,బంగారం వినియోగించే ఉన్నత వర్గాల పై సుంకాల భారాలు వేయడం మన ప్రభుత్వాలు చేయవు గదా! అనివార్యంగా సామాన్యుడికి రోకటిపోటులాగా మరో ప్రమాదం ఓపెక్ నిర్ణయంతో పొంచిఉంది.


### వేతనాల పెరుగుదలలో మందగమనం

అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ ఇటీవల చేసిన "ప్రపంచ వేతన నివేదిక"లో వేతన పెరుగుదల మందగించడం గురించి పేర్కొంది. ఈ మందగమనం 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం నాటి పరిస్థితుల కంటే క్షీణించినట్లు రిపోర్టు తెలిపింది. ప్రపంచ వేతన పెరుగుదల 2016లో 2.4 శాతం ఉండగా 2017 నాటికి 1.8% కు పడిపోయినట్లు తెలిపింది. అయితే నిజ వేతనాలు జి20 దేశాల్లో 1999 – 2017 మధ్యకాలంలో మూడు రెట్లు పెరుగగా, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ కాలంలో వేతనాలు 9 శాతం తగ్గాయి. వెనుకబడిన దేశాల్లో వేతనాలు చాలా దారుణంగా అవసరాలు తీర్చుకోవడానికి కూడా లేనంత అధమ స్థాయికి పడిపోయాయి. ఈ దేశాల్లో bargaining power of workers తగ్గిపోవడం కూడా ఈ వేతన క్షీణతకు కారణం. జీడీపీలో వేతన వాటా కూడా 1990 నాటి కంటే చాలా కిందికి దిగజారడం గమనార్హం. ☯

**50వ వర్ధంతి సందర్భంగా....**

## చెన్నుపాటి స్మృతులు....


# ఉపాధ్యాయ ఉద్యమం నాడూ నేడూ!



**వి.బాలసుబ్రహ్మణ్యం**
శాసనమండలి సభ్యులు

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య మరణించి (1968 డిసెంబర్ 9) 50 యేళ్ళు నిండుతున్నాయి. ఈ యాభైయేళ్ళలో చరిత్ర చాలా దూరం ప్రయాణించింది. చాలా మలుపులు కూడా తిరిగింది. దేశ రాజకీయా లలో సామాజిక స్థితిగతు లలో, ఆర్థిక విధానాలలో సార్వత్రిక విద్య పట్ల ప్రభుత్వాల పాలసీల్లో చెప్పలేనన్ని మార్పులొచ్చాయి. ఆయన నిర్మించిన ఉపాధ్యాయ ఉద్యమం గూడా చాలా మార్పులకు లోనైంది. ఇప్పుడు దీన్నంతా తవ్విపొయ్యడం సాధ్యం కాదుగానీ భవిష్యత్తుపై నమ్మకం పెట్టుకున్న ఎవరమైనా గతంనుంచి పాఠాలు మాత్రం నేర్చుకోక తప్పదన్న స్పృహతో రెండు మూడు విషయాలు ముచ్చటించుకుందాం.

1947లో లక్ష్మయ్యగారి నేతృత్వంలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరులో ప్రారంభించబడింది. ఆనాటికే లక్ష్మయ్య గారు దానికి అధ్యక్షులు. అప్పటికి మన పాఠశాలలు వివిధ మేనేజ్ వెంట్లకింద ఉండేవి. సామ్రాజ్యవాదులు విడిచిపెట్టి మనకప్పగించిన విషాదమంతా మన విద్యారంగంలో కనిపించేది. ఈ పాఠశాలలకు తాడు బొంగరం అంటూ ఏమీ లేదు. వీటిలో చాలా భాగం ఒక రకమైన వీధి బడులు. వీటికి ప్రభుత్వ సాయం తక్కువ. గ్రామాలే పోషించుకొనేవి. ఇవిగాక ఎయిడెడ్ పాఠశాలలది జాతీయోద్యమ వారసత్వంగా ముందుకొచ్చిన నేపథ్యం. ఇక ప్రభుత్వ పాఠశాలలన బడేవి మరొక తరగతి. దీంతోపాటు తెల్లదొరలు వదిలిపెట్టిన పరిపాలనా యంత్రం, నిర్బంధ శాసనాలు ఉండనేవున్నాయి.



చెన్నుపాటి లక్ష్మయ్య గారు

ఈ కాలంలో ఉపాధ్యాయ ఉద్యమం ముందున్న ఏకైక లక్ష్యం విద్యా వ్యవస్థకు ఒక స్పష్టమైన రూపాన్ని కల్పించడం, అన్ని వ్యవస్థల్ని ఒక తాటిమీదకు తెచ్చి ప్రభుత్వ పరిధిలోకి తేవడం. ఇది జరక్కుండా ఉపాధ్యాయులకు కనీస భృతి దక్కదు. భద్రత లభించదు. ఆత్మ గౌరవం నిలబడదు. అధికారుల నిరంకుశ చర్యలనుంచి ఫ్యూడల్ ప్రభువుల దాష్టీకంనుంచి విముక్తి లభించదు. అలాగే టీచర్లనందరిని ఒక తాటి మీదికి తేవాలన్నా విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోకి రావాలి. ఇందులోని సారాంశం ఏమిటి? బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ లేకుండా ఉపాధ్యాయ ఉద్యమంగానీ, హక్కుల సాధనగానీ సాధ్యం గాదనేది. ఈ దశలో ఉపాధ్యాయ ఉద్యమం ద్విముఖంగా పనిచేయవలసి వచ్చింది. ప్రభుత్వం 1933 నాటి జిఓ 416ను బయటికి తీసి ఉపాధ్యాయులు ప్రభుత్వ అనుమతితోనే సంఘాలు పెట్టుకోవాలని, అవికూడా మేనేజిమెంటు వారీగానే ఉండాలని, వాటిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెట్టుకోవడానికి వీల్లేదని, తాలూకా స్థాయిలో మాత్రమే పెట్టుకోవాలని ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా విరుచుకొనిపడింది. దీంతో సభ్యులకు నోటీసులు వచ్చాయి. సర్టిఫికేట్లు రద్దు చేస్తామని బెదిరింపులు వచ్చాయి. మరీ నెల్లూరు జిల్లాలో ఈ దమనకాండ ప్రధాన నాయకత్వం మీదనే జరిగింది. దీనికి మేనేజిమెంట్లు వత్తాసుపలికాయి. ఉద్యోగం నుంచి తొలగిస్తామని శ్రీముఖాలు ఇవ్వడంతో సంఘం పెట్టుకునే హక్కు రాజ్యాంగ హక్కుగా ప్రకటించాలని 416 జిఓ ను రద్దు చేయాలని హైకోర్టులో ఫెడరేషన్ కేసు దాఖలు చేసింది. హైకోర్టు 1951లో ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది. ప్రధానంగా సంఘం పెట్టుకోడానికి యాజమాన్యాల అనుమతి అవసరం లేదని 416 జిఓ రాజ్యాంగ విరుద్ధమని కోర్టు దాన్ని కొట్టివేసింది. ఇంత జరిగినా విద్యారంగం వ్యవస్థీకృతం గాకుండా ఉపాధ్యాయుల హక్కులు సాధించడం సాధ్యంగాదని ఫెడరేషన్ విద్యావిధానంలో ప్రజాతంత్ర మార్పులు రావాలనీ, ప్రభుత్వం ముందు ప్రజలముందు బలంగా డిమాండును ముందుకు తెచ్చింది.

1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. విద్యా రంగం విధానాలకోసం రాష్ట్ర ప్రభుత్వం కుప్పుస్వామి కమిటీని నియమించింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ చేసిన కృషి చరిత్రాత్మక మైంది. చాలా స్పష్టంగా ఫెడరేషన్ కొన్ని డిమాండ్లను ముందుకు తెచ్చింది. వాటిలో మొదటిది విద్యావిధానంకోసం విద్యావేత్తలతో కూడిన ఒక శాశ్వత కమిటీని నియమించాలని, రెండోది వివిధ యాజమాన్యాలలోని పాఠశాలలను ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చి, విద్యా కౌన్సిళ్లను ఏర్పాటుచేసి వాటి ద్వారా పాలన సాగించాలని, ఈ విద్యా కౌన్సిళ్లలో ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం కలిగి ఉండాలని కూడా డిమాండ్ చేసింది.

కానీ కేవలం ఫెడరేషన్ ఒత్తిడితోనే ఇది సాధ్యంకాదని లక్ష్మయ్య లాంటి వాళ్లు గుర్తించారు. పెద్ద ఎత్తున ప్రజలనుంచీ, అభ్యుదయ, పార్టీలనుంచీ, ప్రజాప్రతినిధులనుంచి మద్దతు కూడగట్టింది. శాసన మండలిలో చరిత్రాత్మకమైన పోరాటాలు నడిపింది. ఆ రోజు కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉండడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు.

అలాగే 1953లో రాజాజీ ప్రభుత్వం 'మార్క్ ఫైడ్ స్కీం' అనే కొత్త ప్రణాళికను ప్రాథమిక విద్యాస్థాయిలో తెచ్చింది. దీనిప్రకారం ప్రాథమిక పాఠశాలల పిల్లలు ఒకపూట బడిలో చదవాలి, రెండో పూట తల్లిదండ్రుల వృత్తిని నేర్చుకోవాలి. ఇది బలహీన వర్గాలను శాశ్వతంగా చాకిరికి అంకితం చెయ్యడమే అని ఫెడరేషన్ పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసింది. చర్చావేదికలు నిర్వహించింది. ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. వామపక్ష రాజకీయ

# ఘనంగా చెన్నుపాటి ప్రతిభా పురస్కారాలు




**విజయవాడ నగర శాఖ :** డిసెంబర్ 4న విజయవాడ యుటియఫ్ నగర శాఖ చెన్నుపాటి ప్రతిభా పురస్కారాల వేడుకను మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో 2018 విద్యా సంవత్సరంలో పదవ తరగతినందు 100% ఫలితాలు సాధించిన మున్సిపల్ మరియు ఎయిడెడ్ జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆయా అంశాల యందు నూరుశాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయు లను ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మున్సిపల్ పాఠశాలల్లో సుదీర్ఘకాలంగా పనిచేయుచున్న సీనియర్ ఎస్‌జిటి ఉపాధ్యాయులను అత్యధిక రోలు కల్గిన మున్సిపల్ మరియు ఎయిడెడ్ 10 పాఠశాలలను 2018-19నందు అత్యధిక ఎన్‌రోల్ మెంట్ కల్గిన 10 ప్రాథమిక ఎయిడెడ్ మున్సిపల్ పాఠశాలల టీచర్లను మొత్తం 400మందిని సన్మానించుట జరిగింది.

ఈ కార్యక్రమమును చెన్నుపాటి ప్రతిభా పురస్కారాల పేరుతో విజయవాడ నగరశాఖ గత 18 సంవత్సరాల నుండి ప్రతిష్ఠాత్మా కంగా తీసుకొని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా కృష్ణా-గుంటూరు శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు హాజరైనారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిగార్లు పాల్గొన్నారు. నగర శాఖ నుండి యుటియఫ్ నాయకులు కె.మల్లిఖార్జున రెడ్డి, విజయవాడ నగర శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సైదాసాహెబ్, కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్.పి.మనోహర్ కుమార్ దాదాపు 500మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ ఉద్యమం నాడూ నేడూ!**

ఉద్యమాలను మేధావులను కూడగట్టి పెద్ద పోరాటం నిర్వహించింది. చివరికి ఈ బిల్లు శాసనసభలో ఓడిపోయింది. ఇలా ప్రభుత్వ విద్యా వ్యవస్థ రూపుదిద్దుకొనింది. దీని ఫలితంగా యాజమాన్యాలకతీతంగా ఉపాధ్యాయులు ఏకమయ్యారు.

దీన్నుంచి మనం నేర్చుకోవలసిన పాఠం ఏమిటి? బలమైన ప్రభుత్వ విద్యావ్యవస్థ లేకుండా బలమైన ఉద్యమాలు, హక్కులు సాధ్యం కాదనేదేగదా! మరిప్పుడు జరుగుతున్నదేమిటి? ప్రభుత్వ రంగంలోనే పంచాయితీరాజ్, మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలలు మాత్రమేగాక కొత్తగా గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు యిలా లెక్కలేనని వ్యవస్థలు ముందుకొచ్చాయి. ఇక ఎయిడెడ్ పాఠశాలలు ఉండనే వున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు కూడా చాలక కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పుట్టుకొచ్చాయి. సరిగ్గా ఇది 1950 నాటి పరిస్థితి. నానాటికి ప్రభుత్వ విద్యారంగం కుంచించుకొని పోతుంది. ప్రభుత్వమే ఫీజులు కట్టి పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపేరోజు వచ్చింది. మరి దీన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలి? ఏ పాలసీ ముందుకు తేవాలి? దీనికోసం ఎవరిని తోడు తెచ్చుకోవాలి? చరిత్ర మనముందు విసురుతున్న సవాలు ఇది. ఆ రోజు ఒకపూట బడి ఒక పూట పని అనే విధానాన్ని తిప్పి కొట్టారు. ఇప్పుడు నూతన విద్యా విధానం ఎనిమిదో తరగతి తరువాత పిల్లల్ని రెండుగా విడదీసి పై చదువులు చదివే వాళ్ళకు ఒక సిలబసు లేని వాళ్లకు మరొక సిలబసు ఉండాలంటోంది. ఇప్పటికీ ఉన్నత విద్యలోకి వెళ్తున్న బలహీన వర్గాలశాతం అంతం మాత్రంగానే వుంది. పేదలకు పేద చదువులు, ధనికులకు కార్పొరేట్ చదువులు అనే అసమానతలు ప్రపంచంలో ఎక్కడా లేనట్టు మన దేశంలోకి దూసుకొచ్చాయి. దీన్ని సరిచేసుకోకుండా ఉపాధ్యాయు లకు సమాన హక్కులు ఎక్కడనుండి వస్తాయి?

ఆనాడు వివిధ యాజమాన్యాలలోని ఉపాధ్యాయులు ఒకే సంఘంలో ఉండాలని జీవన్మరణ పోరాటంచేసి విజయం సాధించాం. ఆ తర్వాత ప్రాంతాలవారీగా సంఘాలను కూడా వ్యతిరేకించాం. ఇప్పుడు దాదాపు ప్రధాన సంఘాలన్నీ అన్ని యాజ మాన్యాల, ప్రాంతాల ఉపాధ్యాయులతోనే నడుస్తున్నాయి. కానీ వస్తున్న కొత్త ధోరణులేమిటి? మేనేజిమెంట్లు కాదు గదా కేడరు వారీగా ప్రయోజనాలు ముందుకొస్తున్నాయి. అక్కడితో కూడా ఆగడం లేదు. ఒకే కేడర్‌లో భిన్న ప్రయోజనాలకోసం భిన్న సంఘాలు ఏర్పడుతున్నాయి. ఒక్కో సందర్భంలో ఒక్కో సంఘం పుట్టడం కూడా చూస్తున్నాం. అసలు అందరం ఐక్యంగా ఉన్నందువల్లనే ఎక్కడ లేని కష్టాలు వచ్చిపడ్డాయని సిద్ధాంతీకరిస్తున్నారు. విశాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు తెస్తున్న ప్రమాదాలు, నానాటికి హరించుతున్న హక్కులు వెనక్కివెళ్లి తక్షణ ప్రయోజనాలు ముందు కొస్తున్నాయి. సరిగ్గా ప్రభుత్వానికి కావలసింది ఇదే. ప్రభుత్వమే కొందరికి పెన్షన్ లేకుండాచేసి మనల్ని విడగొట్టింది. కొత్తకొత్త వ్యవస్థలు తెచ్చి కనీస హక్కులు లేకుండా కొందర్ని బజారుపాలు చేస్తోంది.

చెన్నుపాటి లక్ష్మయ్య మనకొక త్యాగాల బాటచూపించారు. సమాజ ప్రయోజనాలతో మన ప్రయోజనాలు ముడిపడ్డాయన్న సూత్రాన్ని మనకు నేర్పారు. ప్రభుత్వ విద్య, విశాలమైన ఐక్యత, బలమైన నిర్మాణం మాత్రమే మనల్ని కాపాడతాయని ఒక సుదూర లక్ష్యం వైపు మనల్ని నడిపించారు. ఇప్పటిమన తరం దీన్ని ఎంత మేర అర్థం చేసుకోగలమో ఆచరించగలమో అనేదాన్ని బట్టి మన భవిష్యత్తు వుంటుంది. చరిత్ర తెస్తున్న ఈ సవాలను ఎంత సమర్థ వంతంగా ఎదుర్కోగలమో చరిత్రే చెప్పాల్సివుంది. ☯






# 44వ రాష్ట్రకౌన్సిల్ - విద్యా సదస్సు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 44వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 8,9 తేదీల్లో విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా డిసెంబర్ 8వ తేదీ ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయులతో మహాప్రదర్శన జరిగింది. ఉదయం 10.45 గంటలకు కామ్రేడ్ పి.వెంకటేశ్వరరావు ప్రాంగణం (బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల)నందు పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఆవిష్కరించారు. విద్యా సదస్సు జరిగింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్‌గారు సదస్సును ప్రారంభించగా ముఖ్య అతిథులుగా ప్రొ॥ కె.నాగేశ్వర్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావులు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి 2019 మార్చిలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులుగా ఉభయ గోదావరి జిల్లాలకు ఐ.వెంకటేశ్వరరావు, కృష్ణా-గుంటూరు జిల్లాల కె.ఎస్.లక్ష్మణరావులను యుటియఫ్ మద్దతు ఇస్తోందని ఉపాధ్యాయ హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వారిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ఆధ్వర్యంలో 2019 డైరీ, క్యాలెండర్, 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను ఈ సభలో ఆవిష్కరించడం జరిగింది.

అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో 44వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి.

గత కౌన్సిల్ తర్వాత మృతిచెందిన ప్రముఖులకు యుటియఫ్ ఉద్యమాభినులకు, సంతాపాలు తెలుపుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు తీర్మానం ప్రవేశ పెట్టారు.

అనంతరం సాబ్జీ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ప్రజాశక్తి ఎడిటర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కౌన్సిల్‌ను ప్రారంభిస్తూ విద్యా వ్యవస్థలో మార్పులే తెచ్చేందుకు యుటియఫ్ కృషి చేయాలని, దేశంఓ అందరికి సమానమైన విద్య అందడం లేని, విద్యాహక్కు చట్టం అమలు కావడంలేదని సమాజంలో అందరికీ నాణ్యమైన, సమానమైన విద్యాకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

'ప్రపంచ ఆర్థిక సంక్షోభం' రైతులు అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరోవైపు కుబేరుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. విద్యారంగంలో కార్పొరేట్లు రాజ్యమేలుతున్నారని అందు వల్లనే సిలబస్, పరీక్షలు, నియామకాలు అన్ని సమస్యలు పెరుగు తున్నాయని కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలతో సమీకరించి యుటియఫ్ పోరాటాలు చేయాలని, నాణ్యమైన, సమానమైన విద్య కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### నిర్మాణం బలం, సమరశీల పోరాటాలే యుటియఫ్ విజయాలకు మార్గాలు

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి గత సంవత్సరకాలంగా సంఘం నిర్వహించిన కార్యకలాపాలు, పోరాటాలు, సాధించిన విజయాలు, ఐక్యఉద్యమాలు, అనుభవాలు, సంఘ నిర్మాణం సమీక్షిస్తూ నివేదికను ప్రవేశపెట్టారు.

లక్షపైగా సభ్యత్వం కలిగి, అన్ని జిల్లాల్లో అన్ని యాజమాన్యాలలో, అన్ని కేడర్లలో ప్రాతినిధ్యం చేస్తున్న సంస్థగా యుటియఫ్ ఉన్న దన్నారు. ప్రస్తుతం 4గురు ఎమ్మెల్సీలను యుటియఫ్ మద్దతుతో గెలిపించుకోగలిగిందని అన్నారు.

ఈ సంవత్సరం జరిగినా అనేక పోరాటాల్లో సిపిఎస్ రద్దుకోసం చేసిన ఉద్యమాల్లో యుటియఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. మండల / జిల్లా స్థాయిలో నూతనంగా అనేకమంది యువ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు ఉద్యమంలో బాధ్యతల్లో వచ్చారని క్రింది స్థాయి నుంచి పై కమిటీ వరకు ఉన్న నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసుకునే వైపు కృషి చేయాలని స్థానిక సమస్యలపై పోరాటాలు రూపొందించా లన్నారు. సమస్యలపై పోరాటాలతోపాటు పాఠశాలల సంరక్షణకు ప్రజలతో కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.

రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు ఆర్థిక నివేదికను ప్రవేశ పెడుతూ ఆర్థిక క్రమశిక్షణ పాటించడంవల్ల యుటియఫ్ పట్ల ఉపాధ్యాయుల్లో విశ్వాసం కలిగి ఉందన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మహిళా విభాగం నివేదికను ప్రవేశపెట్టారు. ప్రత్యేకంగా మహిళా విభాగం ఏర్పాటు చేయడము, మహిళా కార్యక్రమాలు పెరిగాయని, సమీకరణ పెరిగిందని, మండల / పట్టణ శాఖల స్థాయిలో కూడ మహిళా విభాగాలు ఏర్పాటు చేయాలని, మహిళా ఉపాధ్యాయినీలు ఉద్యమాల్లోకి వచ్చేలా చైతన్య పరచాలని అన్నారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ నివేదికను ప్రవేశపెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండల / పట్టణ శాఖలు ఆడిట్‌చేసి ఆర్థిక నివేదికలు ప్రకటించే సంస్థ యుటియఫ్ మాత్రమేనని అన్నారు. జిల్లా స్థాయిలో ఆడిట్ క్లాసులు తరచుగా నిర్వహించాలని అన్నారు.

ఐక్యఉపాధ్యాయ ఎడిటర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు పత్రిక నివేదిక ప్రవేశపెడుతూ పత్రికలు 2:1వంతున చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. పత్రిక నాణ్యత పెంచేందుకు క్రొత్త రచయితలను ప్రోత్సహించాలని అన్నారు.

ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ఈ సంవత్సర కాలంలో ప్రచురణల సమాచారం ఇవ్వడంతోపాటు 2019 డైరీ, టెస్టు పేపర్స్ అన్ని సిద్ధంగా ఉన్నాయని అన్ని జిల్లాలు ఉన్నత పాఠశాలలకు తప్పనిసరిగా అందించాలన్నారు.

**ఉపాధ్యాయులకు తోడుగా ఎమ్మెల్సీలు**

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలోని అశాస్త్రీయ భావాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి రిజల్టు కోసం అధికారులు, ఉపాధ్యాయులను, విద్యార్థుల్ని ఒత్తిడి చేయరాదని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని సంఘాలను కలుపుకుని పిడిఎఫ్ అభ్యర్థుల్ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**కార్పొరేట్ విధానాలపై పోరాడాలి**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ అభ్యర్థుల్ని ఓడించాలని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. కార్పొరేట్‌ల సహకారంతో గెలిచిన వారు ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీయాలని తమ అజెండాగా పని చేస్తున్నారని దీన్ని ఎదరించాలని అన్నారు.

**చెన్నుపాటి ఆశయాలు కొనసాగించాలి**

డిసెంబర్ 9వ తేదీ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 50వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు (వ తేదీ ఉదయం) చెన్నుపాటి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శులు కా॥ అంజిరెడ్డి, జి.చిట్టిబాబుగార్లు మాట్లాడుతూ సమాజాభివృద్ధితోనే మన అభివృద్ధి ముడిపడితుందనే లక్ష్మయ్య గారి ఆశయాలనే యుటియఫ్ ఆశయంగా సంఘాన్ని నిర్మించాలని యుటియఫ్ పాలసీ స్టేట్‌మెంట్ అందరు కార్యకర్తలు అర్థం చేసుకుని అమలు చేయాలని అన్నారు. కార్యకర్తలు, ఉద్యమ నాయకుల త్యాగాలతో నిర్మించిన యుటియఫ్ పాలసీ స్టేట్‌మెంట్ అందరు అమలు చేయాలన్నారు.

కౌన్సిల్‌కు హాజరైన ప్రతినిధులు జిల్లాల వారీగా చర్చించుకుని అనంతరం అన్ని నివేదికలపై చర్చలో పాల్గొన్నారు. ఆయా జిల్లాల డెలిగేట్ పక్షాన చర్చల్లో డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు(తూ॥గో॥), పి.గోపీమూర్తి, పి.జయకర్ (ప॥గో॥), ఆర్.మోహన్‌రావు, పొందురూ అప్పారావు (శ్రీకాకుళం), మురళీమోహన్, రమేష్‌చంద్ర పట్నాయక్ (విజయనగరం), జాకీర్ అలి, చిన్నబ్బాయి (విశాఖ), కె.నాగ మల్లేశ్వరరావు, ఎం.డి.గౌస్(గుంటూరు), యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య (అనంతపురం), షేక్ జాబీర్, రవి కుమార్ (కడప), జె.సుధాకర్, జె.యల్లప్ప (కర్నూలు), ఎన్.నవకోటేశ్వరరావు (నెల్లూరు) ఎస్.రవి, ఏ.ఓ.వీరారెడ్డి (ప్రకాశం), కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ (చిత్తూరు), ఎస్.పి.మనోహర్‌కుమార్, లెనిన్‌బాబు (కృష్ణా), మహిళా ప్రతినిధులు లక్ష్మీ (నెల్లూరు), ధనలక్ష్మి (శ్రీకాకుళం), పద్మజ (చిత్తూరు), నిర్మల (విజయనగరం) తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

చర్చల అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సమాధానం ఇచ్చిన తర్వాత అన్ని నివేదికలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

**నూతన కమిటీ ఎన్నిక :**

కె.సత్తిరాజుగారు ఎన్నికల అధికారిగా, సీనియర్ నాయకులు ఎన్.నరసింహుడు సహకారంతో 2018-19 సంవత్సరానికి యుటియఫ్ రాష్ట్ర సంఘం నూతన 100మందితో రాష్ట్ర కార్యవర్గం, 18 మందితో రాష్ట్ర ఆఫీసు బేరర్లు, 5మందితో ఆడిట్ కమిటీ, 5 మందితో ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. అనంతరం ఎన్నికల అధికారి నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు.

**కృష్ణా జిల్లా కమిటీకి అభినందనలు**

తక్కువ సమయంలో ఆహర్నిశలు కృషిచేసి, చక్కటి ఏర్పాట్లు, రుచికరమైన భోజనాలతో ఆతిథ్యం ఇచ్చిన కృష్ణా జిల్లా శాఖకు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు వివిధ రూపాల్లో సహకరించిన దాతలకు, ఉద్యమ శ్రేయోభిలాషులను, ప్రజాసంఘాల కార్యకర్తలకు ప్రెస్, మీడియ వారందరీ రాష్ట్ర సంఘం అభినందనలు తెలిపింది.







జస్టిస్ జాస్తి చలమేశ్వర్
సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి

# విద్యార్థులలో భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచాలి

విద్యార్థులలో భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంచవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిది అని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. డిసెంబర్ 8,9 తేదీలలో విజయవాడలో జరిగిన యుటియఫ్ 44వ రాష్ట్ర కౌన్సిల్ సమావే శాలలో భాగంగా మొదటి రోజు జరిగిన విద్యా సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షత వహించారు.

జస్టిస్ జాస్తి చలమేశ్వర్ మాట్లాడుతూ భావ వ్యక్తీకరణలో భాషల పాత్ర ముఖ్యమైనదన్నారు. భాషల మీద పట్టు సంపాదిస్తే భావ వ్యక్తీకరణ సులువు అవుతుందన్నారు. విద్యార్థులు వారి భావాన్ని స్వచ్ఛగా వ్యక్తీకరించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. అందుకోసం సరళమైన భాష దోహద పడుతుందన్నారు. ఐన్‌స్టీన్ లాంటి మహోన్నత వ్యక్తులుకూడా సరళమైన భాషలో వారి భావాలను వ్యక్తీకరించారన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా భావ వ్యక్తీకరణ చేయలేని వారు ఆయా వృత్తులలో రాణించలేరన్నారు.

విద్యార్థులకు ఆలోచించడం, ప్రశ్నించడం నేర్పాలని జస్టిస్ చలమేశ్వర్ సూచించారు. చదువు ఆహ్లాదకరంగా సాగాలని, బట్టీ విధానం ప్రోత్సహించవద్దని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఏ బాటవేస్తున్నామనేది ఉపాధ్యాయులు నిరంతరం సమీక్షించు కోవాలన్నారు. భావితరాలను తయారుచేసి తద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులే అన్నారు. ఈ సమాజ నిర్మాణంలో మహత్తర మైన పాత్ర పోషించే పాత్రధారులు ఉపాధ్యాయులన్నారు. ఉపాధ్యా యులందరు తమ వృత్తిని తాము గౌరవించుకోవాలన్నారు. ఉపా ధ్యాయులు ఎంత విజ్ఞానాన్ని సంపాదించినా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అందించిన వారే విద్యార్థులకు గుర్తుండిపోతారన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి క్రమంగా సామాజిక శాస్త్రాలు నిరాదరణకు గురి అవుతున్నాయన్నారు. టెక్నాలజీ మాత్రమే ముఖ్యమనే భావన పెరిగిందన్నారు. లిబరలైజేషన్ పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతిచ్చావారని కాని వాటిలో బోధించేందుకు అర్హతగల అధ్యాపకులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో ప్రభుత్వాల పాత్ర గణనీయంగా వుందన్నారు.

రాజ్యాంగ విలువలను గురించి మాట్లాడుతూ ఈ దేశంలో వున్న ప్రతి పౌరునికి సమాన హక్కులుండాలని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉండాలనేది రాజ్యాంగం లక్ష్యం అన్నారు. కాని రాజ్యాంగం అమలులో కృషి తగినంతగా జరగలేదన్నారు. ఈ రాజ్యాంగ వ్యవస్థ మన భవిష్యత్తుకి మంచిది అని భావిస్తే దానిని రక్షించుకోవలసిన బాధ్యత మనదే అన్నారు. మంచి చెడుల గురించి ధైర్యంగా చెప్పాలి. అభిప్రాయాలను గౌరవించాలి, చర్చించాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.

ప్రజాస్వామ్య విలువలను ప్రస్తావించిన జస్టిస్ చలమేశ్వర్ అధికారం ఒక వ్యక్తి చేతిలో ఉండటం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం అన్నారు. ప్రతి వ్యవస్థలలో కొన్ని లోపాలు ఉంటాయి. అవి పరిమితిని మించితే ప్రమాదం అన్నారు. దేశంలో అసహనం, ఒకరి అభిప్రాయాలను గౌరవించలేకపోవడం అనే దురలవాటు వేళ్ళూనుకొంటోందన్నారు. వ్యవస్థలోని మంచి చెడులను బేరీజు వేసుకొని లోపాలను సరిదిద్దవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిది అన్నారు. పాలకులు, ఉద్యోగులు రాజ్యాంగ సూత్రాలకనుగుణంగా సమాజానికి జవాబు దారులుగా ఉంటా రన్నారు. సమిష్టి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. పాలకులు తీసుకున్న నిర్ణయాలు సరియైనవి కాకపోతే వాటి గురించి మాట్లాడటానికి ప్రజాస్వామ్యంలో కొన్ని అంగాలు ఉన్నాయి. ఆయా అంగాల యొక్క స్వేచ్ఛ భావ స్వాతంత్ర్యం రక్షించడం రాజ్యాంగ లక్షణం, రక్షణ బాధ్యత న్యాయవ్యవస్థకు అప్పగించడం జరిగిందన్నారు. అటువంటి న్యాయవ్యవస్థ కేవలం ఒక వ్యక్తి చేతిలో కేంద్రీకరించబడటాన్ని వ్యతిరేకించడం జరిగిం దన్నారు. స్వతంత్ర్య న్యాయవ్యవస్థ ఉండాలి. లేకపోతే బలవంతుడిదే రాజ్యం అవుతుంది. వ్యవస్థలను పటిష్టంగా రూపొందించుకోవలసిన బాధ్యత భావితరాలదే అన్నారు.

భావితరాలకు విద్యావిధానం ఎలా వుండాలనేది చాలా ముఖ్యమైన విషయం. ఈ దేశ భవిష్యత్తు దృష్ట్యా భావితరాలకు ఏ రకమైన బోధన జరగాలనేది ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యా ర్థులను సరియైన విలువలు నేర్పించాలన్నారు. బతకడం ఎలా, పౌరులుగా బాధ్యత ఏంటి, హక్కులు ఏంటి, హక్కులు సాధించుకోవటం ఎలా అనే విషయాలు చదువులో భాగంగా విద్యార్థు లకు నేర్పించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ☺



ప్రొ॥ కె.నాగేశ్వర్
మాజీ శాసనమండలి సభ్యులు

# CPS రద్దు చేయాలి కమిటీలతో కాలక్షేపం కాదు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌పై కమిటీలు వేయడం కాదని రద్దు చేయాలని ప్రముఖ విశ్లేషకులు, మాజీ శాసన మండలి సభ్యులు ప్రొ॥ కె.నాగేశ్వర్ అన్నారు. యుటియఫ్ 44వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో భాగంగా డిసెంబర్ 8వ తేదీన జరిగిన విద్యా సదస్సులో "సిపిఎస్ ఉద్యమ పరిణామాలు" అను అంశంపై ప్రసంగించారు. ప్రభుత్వాలు సమస్యను పరిష్కారం చేయకుండా, సాగదీయాలని ఆలోచనలో ఉన్నప్పుడే కమిటీలను వేస్తారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సిపిఎస్‌ను రద్దు చయడం మినహా కమిటీలకు ఉపాధ్యాయులు అంగీకరించరని అన్నారు. ఢిల్లీ ప్రభుత్వ తరహాలో సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

దేశవ్యాప్తంగా 65లక్షలమంది ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు సిపిఎస్ పరిధిలో ఉన్నారని తెలిపారు. అందరు కలిసి ఐక్యంగా పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

1982లోనే భారత అత్యున్నత న్యాయస్థానం పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని తీర్పునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయమని కోరటం తప్పా అని ప్రశ్నించారు. పెన్షన్ పాలకుల దయాదాక్షి ణ్యాలతో ఇచ్చింది కాదని ఉద్యోగులు హక్కుగా సాధించుకొన్నదని అన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీల తరపున అనేక సందర్భాలలో శాసన మండలిలో సిపిఎస్ రద్దు చేయాలని పోరాటం చేసామన్నారు. కనీసం ఉద్యోగి నుండి మినహాయించిన పెన్షన్ సొమ్ము ఎక్కడవుందో కూడా ఆనాటి ప్రభుత్వం చెప్పలేకపోయిందన్నారు. ఇది న్యూ పెన్షన్ కాదు నో పెన్షన్ అన్నారు. ఉద్యోగుల జీతాలపైనా, పెన్షన్లపైనా అధికంగా ఖర్చు పెడుతున్నాం ఆర్థికంగా భారం అవుతోందని ప్రభుత్వాలు వాదించడం ఎంతవరకు సమంజస మన్నారు. 5సం॥లు పనిచేసే ప్రజాప్రతినిధులకు జీతాలు పెంచుతున్నప్పుడు గుర్తుకురాని ఆర్థిక భారం 30 సం॥ల ఉద్యో గం చేసే ఉద్యోగుల పెన్షన్ల సమయంలోనే గుర్తుకువస్తోందా అని ప్రశ్నించారు.

కొత్త పెన్షన్ విధానంలో అధిక లాభాలున్నాయని ప్రభుత్వాలు వాదిస్తున్నాయని, అదే వాస్తవమైతే అదే అంశాన్ని చట్టంలో చేర్చాలని డిమాండ్ చేశారు. కనీసం పాత పెన్షన్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఇస్తాం, అధికంగా వచ్చేదానిని కూడా ఉద్యోగులకు ఇస్తాం అని చట్టంలో చేర్చాలని డిమాండ్ చేస్తే, ప్రభుత్వాలు ముందుకు రావడం లేదని, మేము గ్యారెంటీ ఇవ్వలేమని, మార్కెట్ శక్తులపై ఆధారపడు తుందని చేతులెత్తేసారన్నారు. పాత పెన్షన్ విధానంలో ఎంత పెన్షన్ వస్తోంది అనేది తెలిసిపోతుందని నూతన పెన్షన్ విధానంలో అది లేదని అదే మౌలికమైన తేడా అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్ని ప్రకటనలైనా చేయొచ్చు, కాని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రమీద నెట్టటం కాకుండా, చిత్తశుద్ధివుంటే అసెంబ్లీలో తీర్మానం చేయండి, పార్లమెంట్‌లో పోరాడండి, న్యాయస్థానం తలుపు తట్టండి అని ప్రభుత్వాలను సవాల్ చేశారు. కమిటీలతో కాలయాపన చేయడం కాదు దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో కలిసిరండి అని ప్రభుత్వానికి సూచించారు. ఈ పథకం ప్రభుత్వానికి కూడా లాభం లేదు. అయినా దీనిపై ప్రభుత్వానికి ఆసక్తి ఉండటానికి కారణం ఈ డబ్బును కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిగా మార్చడమే దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం అన్నారు. ఇది ప్రమాదకరమైన కుట్ర. ప్రపంచ ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడల్లా పెన్షన్ నిధులు అదృశ్యమయ్యాయి. ఎక్కువగా నష్టపోయింది పెన్షనర్లే అన్నారు. ఈ పరిస్థితి భారత దేశంలో రాకుండా ఉండాలంటే బలమైన ఉద్యమాలు చేయాలని. బలమైన ఉద్య మాలతో పాటు బలమైన ప్రజాభిప్రాయాన్ని నిర్మించాలి. రెండు ఏకకాలంలో జరగాలి. అప్పుడే సిపిఎస్‌ను వెనక్కి కొట్టగలం అన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# RBI పై మోడీ ప్రభుత్వ దాడులు

భారత రిజర్వుబ్యాంకు (ఆర్‌బిఐ) గవర్నరు ఉర్జిత్ పటేల్ నిష్క్రమణతో కేంద్ర బ్యాంకు నిర్వీర్యానికి మోడీ ప్రభుత్వ కుట్ర స్పష్టంగా బయటపడింది. సిబిఐ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ వంటి రాజ్యాంగ బద్ధ సంస్థలపై దాడి చేసిన కేంద్ర ప్రభుత్వం తన తదుపరి లక్ష్యంగా ఆర్‌బిఐని ఎంచుకుంది. దీనిని తన చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు అడ్డగోలుగా ప్రయత్నించింది. ఆర్‌బిఐ స్వయం ప్రతిపత్తిని గౌరవించాల్సిన ప్రభుత్వం దాని అధికారాలను కబళించేందుకు పూనుకోవడం దారుణం. ఫైనాన్స్ పెట్టుబడి ఒత్తిళ్లు, బిజెపి రాజకీయ ప్రయోజనాలు వెరసి ఆర్‌బిఐ పాలిట శాపంగా మారాయి. బ్యాంకులు ఇష్టానుసారంగా వ్యవహరించకుండా వాటిని పర్యవేక్షించే కీలకమైన ఈ సంస్థను బలహీనపరిస్తే ఫైనాన్షియల్ సంస్థలకు పట్టపగ్గాలు ఉండవు. అప్పుడు ఫైనాన్షియల్ మార్కెట్ అల్లకల్లోలానికి గురికావచ్చు. ఈ ఉద్దేశంతోనే ద్రవ్య సుస్థిరతను కాపాడేందుకు, బ్యాంకులపై అజమాయిషీ చేసేందుకు ఆర్‌బిఐని 1934 యాక్ట్ కింద ఏర్పాటు చేశారు. ఈ 83 ఏళ్ల చరిత్రలో ఆర్‌బిఐ పనిలో కేంద్రం ఎన్నడూ మితిమీరి జోక్యం చేసుకోలేదు. మోడీ ప్రభుత్వం మాత్రం ఈ సంస్థపై ఆర్‌బిఐయాక్ట్‌లోని సెక్షన్ 7ను ప్రయోగించడం ద్వారా దాని స్వయం ప్రతిపత్తిని కబళించేందుకు పూనుకుంది. ఇది దేశ ప్రయోజనాలకు ఎంతమాత్రం మంచిది కాదని ఆర్‌బిఐ మాజీ గవర్నర్లు, ప్రముఖ ఆర్థిక నిపుణులు వై. వి. రెడ్డి, డి సుబ్బారావు వంటివారు చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కేంద్ర బ్యాంకు ద్రవ్య మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్జించిన మిగులు 14 శాతం కన్నా మించి ఉండడానికి వీల్లేదంటూ ఆర్థిక శాఖమంత్రి అరుణ్‌జైట్లీ హుకుం జారీ చేశారు. మాలిగామ్ కమిటీ సిఫారసుల ప్రకారం ఏటా ప్రభుత్వానికి ఆర్‌బిఐ చెల్లిస్తున్న డివిడెండ్లతో సంతృప్తి చెందకుండా మొత్తం మిగులును ఒకేసారి తన బొక్కసంలో వేసుకుని 2019 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని జనాకర్షక పథకాలకు వాటిని ఉపయోగించుకోవాలన్నది మోడీ ప్రభుత్వ పన్నాగం. ప్రభుత్వ యత్నాలను ఆర్‌బిఐ బోర్డులో ఎక్కువ మంది మరీ ముఖ్యంగా డిప్యూటీ గవర్నర్, ఆర్థిక నిపుణుడు విరాల్ ఆచార్య తీవ్రంగా వ్యతిరేకించారు. గత అక్టోబర్‌లో ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆర్‌బిఐని కేంద్ర ప్రభుత్వం గౌరవించకుంటే రానున్న కాలంలో ద్రవ్య సుస్థిరత ప్రమాదంలో పడుతుందని, ద్రవ్య రంగంలో కల్లోలం చెలరేగే ప్రమాదముందని తీవ్ర స్వరంతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్రానికి, ఆర్‌బిఐకి మధ్య వివాదం అప్పటిదాకా బయటకు రాలేదు. 2016లో రఘురామ్ రాజన్ పదవీ కాలాన్ని పొడిగించడానికి ప్రభుత్వం ఈ కారణంగానే నిరాకరించింది. రాజన్ స్థానే ఐఎంఎఫ్, రిలయెన్స్ ఇండస్ట్రీస్‌లో పనిచేసిన కార్పొరేట్ అధికారిని తీసుకొచ్చి రాజన్ స్థానంలో నియమించింది. తన మాట వినని అరవింద్ పణగారియా, అరవింద్ సుబ్రమణ్యన్‌లను కూడా ఇదే విధంగా బయటకు పంపింది. రెండేళ్ల క్రితం నోట్ల రద్దును తీసుకొచ్చిన మోడీ సర్కార్ నిర్ణయానికి ఉర్జిత్ పటేల్ తలూపారు. అది మొదటి లొంగుబాటు. బ్యాంకుల నుంచి కార్పొరేట్ సంస్థలకు, బడా వ్యాపారులకు రుణాలు ఇప్పించడంలోను, రుణ ఎగవేత దారులపై కఠిన చర్యలు తీసుకోకుండా, వారి పేర్లను బయటకు రానీయకుండా రిజర్వుబ్యాంకు గవర్నరు చేతులను మోడీ కట్టేశారు. ఏకంగా ఆర్‌బిఐ స్వయంప్రతిపత్తిపై దాడికి పూనుకోవడంతో ఉర్జిత్ దీనిపై గత కొంత కాలంగా ప్రభుత్వంతో తగాదా పడుతున్నారు. గత నెలలో ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి వాటా నిర్ణయించేందుకు ప్రత్యేక కమిటీల ఏర్పాటుకు అంగీకరించారు. ఉర్జిత్ రాజీపడిపోయారు. వివాదం సద్దుమణిగిందని అనుకుంటున్న తరుణంలో ఆకస్మికంగా ఆయన రాజీనామా వార్త వెలువడింది. వ్యక్తిగత కారణాల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఉర్జిత్ చెప్పినా, ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నిరసనకు ఒక సంకేతం అనడంలో ఎలాంటి సందేహం లేదు. రిజర్వు బ్యాంకుకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు తలెత్తడం కొత్తేమీ కాదు. కాకుంటే ఆ విభేదాలను సెక్షన్7కు వెలుపలే పరిష్కరించుకునేవారు. మోడీ ప్రభుత్వం ఉద్దేశమే వేరు. ఆర్‌బిఐని పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకోవడం ద్వారా దాని వద్ద పది లక్షల కోట్లకు పైగా ఉన్న మిగులును కొట్టేయాలని చూస్తున్నది. ఈ విషయంలో ప్రభుత్వంతో ఘర్షణ పడుతున్న ఆర్‌బిఐకి అన్ని వైపుల నుంచి మద్దతు లభిస్తున్నది. బ్యాంకుల మొండి బాకీలు పెద్దయెత్తున పేరుకుపోతున్నా మోడీ సర్కార్ పట్టించుకోదు. ఆశ్రిత పెట్టుబడి దారులకు నిష్పూచిగా వేల కోట్ల రుణాలను ప్రభుత్వమే ఇప్పిస్తున్నది. వీటిని ప్రశ్నించకుండా ఆర్‌బిఐ నోరు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నది. ఆర్‌బిఐ డైరక్టర్ల బోర్డులో ఫైనాన్షియల్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను పెడుతున్నది. 2008 ఆర్థిక సంక్షోభం ప్రపంచంలో చాలా దేశాల్లో బ్యాంకింగ్ రంగంలో కల్లోలం సృష్టించింది. భారత్‌లో ఆ పరిస్థితి రాకపోవడానికి బ్యాంకులను అజమాయిషీ చేయడంలో ఆర్‌బిఐ చెప్పుకోదగిన పాత్ర నిర్వహించింది. ఫైనాన్స్ రంగంలో ఒడుదుడుకులను తట్టుకోవడంలో ఆర్‌బిఐ వద్ద వున్న మిగులు ఉపయోగ పడుతున్నది. అటువంటి ఆర్‌బిఐని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను అనుమతిస్తే భారత్ మరో అర్జెంటీనాలా మారే ప్రమాదముంది. కొత్తగా తెర మీదికొచ్చిన శశికాంత దాస్ ఆర్‌బిఐ ప్రతిష్టను పునరుద్ధరిం చేందుకు పూనుకుంటారా? లేక మోడీ సర్కార్‌కు జీ హుజూర్ అంటారా? అన్నది త్వరలోనే తేలనున్నది. ☯



**కె.ఎస్.లక్ష్మణరావు**
మాజీ శాసనమండలి సభ్యులు

## కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# కె.ఎస్.లక్ష్మణరావు



**బాధిత వర్గాల స్వరం**

**కె.యస్.లక్ష్మణరావు**

**1982లో గుంటూరు కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా 2006 వరకు పనిచేశారు.**
**ఎస్ఎఫ్ఐ స్టూడెంట్స్ యూనియన్ ప్రధానకార్యదర్శిగా**
**జనవిజ్ఞాన వేదిక 1988 లో స్థాపించిన నాటి నుండి ఇప్పటివరకు దాని కార్యాకలాపాలలో భాగస్వామిగా వున్నారు.**
**గ్రూప్-1, గ్రూప్-2, డిఎస్‌సి, బి.ఇడి, టెట్ మొ॥ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులు ఇస్తున్నారు.**
**2007లో యుటియఫ్ తదితర సంఘాల సహకారంతో శాసనమండలికి ఎన్నికై 2015 వరకు ఎమ్మెల్సీగా వున్నారు.**
**ప్రత్యేకహోదా కోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొని 3సార్లు అరెస్టయ్యారు.**
**సిపిఎస్ రద్దు కోసం జరుగుతున్న ఆందోళనలో, ఉద్యమం లో పాల్గొన్నారు.**
**గుంటూరు జ్యూట్ మిల్ కార్మికులకు న్యాయం చేయటానికి మూడేళ్లుగా జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామిగా ఉన్నారు.**

**కె.యన్.లక్ష్మణరావు** ఆంధ్ర యూనివర్శిటీలో ఎం.ఏ. రాజనీతి శాస్త్రం, ఎం.ఏ.సోషల్ వర్క్ చదివారు. ఆ సమయంలో ఎస్ఎఫ్ఐ తరపున స్టూడెంట్స్ యూనియన్ ప్రధానకార్యదర్శిగా గెలుపొందారు. 1982లో గుంటూరు కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా చేరి 2006 వరకు పనిచేశారు. కళాశాలలో విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ సెల్ ఏర్పాటు చేసి, విద్యార్థుల కెరీర్ కోసం కృషి చేశారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఇండియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ లలో సభ్యత్వం కలిగి, అనేక సదస్సులకు హాజరయ్యారు. జనవిజ్ఞాన వేదిక 1988 లో స్థాపించిన నాటి నుండి ఇప్పటివరకు దాని కార్యాకలాపాలలో భాగస్వామిగా వున్నారు. చెకుముకి సైన్స్ సంబరాలలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. అనేక పత్రికలలో సమకాలీన అంశాలపై వ్యాసాలు రాస్తూ విశ్లేషిస్తున్నారు.

నిరుద్యోగులకోసం లక్ష్మణరావు ప్రత్యేకమైన కృషి మూడు దశాబ్దాలుగా చేస్తున్నారు. గ్రూప్-1, గ్రూప్-2, డిఎస్‌సి, బి.ఇడి, టెట్ మొ॥ పరీక్షలకు 50కిపైగా పుస్తకాలు రాశారు. అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించి ప్రభుత్వ స్టడీ సర్కిళ్లలో బోధించారు. గత రెండేళ్లలో 10 వేలమంది నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు అవగాహన తరగతులు అనేక ప్రదేశాలలో నిర్వహించారు. గ్రూప్-2, డిఎస్‌సి పరీక్షల పోస్టుల సంఖ్య పెంచాలని ఇటీవల నిరాహారదీక్షలో పాల్గొని, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు.

2007లో యుటియఫ్ తదితర సంఘాల సహకారంతో శాసనమండలికి ఎన్నికై 2015 వరకు ఎమ్మెల్సీగా కొనసాగారు. పిడిఎఫ్ సభ్యుడిగా ఉంటూ అడ్‌హాక్ ప్రమోషన్లు, సర్వీస్‌రూల్స్ మొ॥ వాటికోసం కృషి చేశారు. అప్రెంటీస్ విధానం రద్దు కోసం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. కృష్ణా-గుంటూరు జిల్లాలలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకమైన కృషి చేశారు.

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం విఫలమైనది. ప్రత్యేకహోదా కోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొని 3సార్లు అరెస్టయ్యారు. విభజన హామీలు అమలు జరగాలనీ, 11 జాతీయ విద్యా సంస్థలకు నిధులు కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలలో సెమినార్ల లో పాల్గొన్నారు.

సమాజంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్ వాడీలు, ఆషా లు మొ॥ సమస్యల పరిష్కారంలో పూర్తి సహకారం అందిస్తున్నారు. రాష్ట్రంలో సిపిఎస్ రద్దు కోసం జరుగుతున్న ఆందోళనలో, ఉద్యమం లో పాల్గొన్నారు. అణచివేతకు గురైన వర్గాల సమస్యలకోసం ప్రత్యేకకృషి చేస్తున్నారు. గుంటూరు జ్యూట్‌మిల్ కార్మికులకు న్యాయం చేయటానికి మూడేళ్లుగా జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామిగా ఉన్నారు.

**కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మణరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దాం.**

## తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఇళ్ల వెంకటేశ్వరరావు



**ఐవి**గా పేరుగాంచిన యుటియఫ్ పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు **కా॥ ఇళ్ల వెంకటేశ్వర రావు,** యుటియఫ్ వ్యస్థాపక నిర్మాత, అమరజీవి “అప్పారి వెంకట స్వామి” ప్రియశిష్యుడు. బడిలోనే కాదు, ఉద్యమాలలో కూడా తొలి పాఠాలు ఏ.వి.ఎస్. దగ్గరే నేర్చుకున్నారు. వెంకటస్వామిగారు చెన్నుపాటి వారసత్వాన్ని కొనసాగిస్తే, వెంకటస్వామిగారి వారసత్వాన్ని **ఐ.వి.** కొనసాగించారు.

1983లో సాధారణ టీచరుగా ఉద్యోగంలో ప్రవేశించి, అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అగ్రశ్రేణి నాయకత్వ స్థానానికి ఎదిగారు. 1987లో మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా, 1995 నుండి రాష్ట్ర కౌన్సిలర్‌గా, 2000లో జరిగిన రజతోత్సవాల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2007 నుండి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా, ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు వహించారు. 2014 రాష్ట్ర విభజనతర్వాత నుండి 2017 డిసెంబర్ వరకు రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగారు. ఈ కాలంలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల రాష్ట్ర జెఏసి సెక్రటరీ జనరల్ (2014-2018)గా ఎస్‌టిఎఫ్‌ఐ ఉపాధ్యక్షునిగా, కార్యదర్శిగా పనిచేశారు.

**ఐ.వి.** అంటే క్రమశిక్షణకు, కార్యదీక్షకు పెట్టింది పేరు. నమ్మిన సిద్ధాంతాన్ని విడువక, ఎంతటి కష్టానికైనా వెరవక అహర్నిశలు సంఘం కోసం పనిచేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు. అధికారులైనా, మంత్రులైనా సమస్యలపట్ల తన అభిప్రా యాన్ని, డిమాండ్లను నిష్కర్షగా మాట్లాడే నైజం **ఐ.వి.**ది. రాష్ట్రంలో ఏ ప్రాంతం లోనైనా కార్యకర్తలను పేరుపెట్టి పిలువగల అసాధారణ ప్రతిభావంతుడు.

బలమైన ఉద్యమాలు నిర్మించి, సమస్యల సాధనలో **ఐ.వి.** వ్యవహరించే తీరు ఎందరో కార్యకర్తలకు స్ఫూర్తిదాయం. పిఠాపురం తబిత ఎయిడెడ్ ఉపాధ్యాయిని సత్యవతి సమస్య, మారేడుపల్లి మండల పరిషత్ ఉపాధ్యాయుడు సాయిబాబా దొరను ఉద్యోగం నుండి తొలగించిన సందర్భంలో జరిగిన పోరాటాలలో సమస్యను పరిష్కరించిన తీరు తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా అభిమానులను సంపాదించి పెట్టింది. రాష్ట్ర ప్రధాన బాధ్యునిగా పనిచేసిన కాలంలో అప్రెంటీస్ సర్వీస్ రూల్స్ రద్దు, అప్రెంటీస్ ఎస్.సి.,ఎస్.టి. అన్‌ట్రైన్డ్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు, ఎయిడెడ్ టీచర్ల రిటైర్మెంట్ వయస్సు 60 సం॥కు పెంపు, హామీపత్రాల వారి సమస్య, అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకునే అవకాశం, ఎంప్లాయీ స్ హెల్త్‌స్కీమ్, 10 పిఆర్‌సి 43% ఫిట్‌మెంట్ సాధించడం వంటివి జరిగాయి. 2017 బదిలీలలో ఉపాధ్యాయులు అందరూ తృప్తిపడేలా ఉత్తర్వులు సాధించిన సంగతి అందరికీ తెలిసిందే. ముఖ్యంగా సిపిఎస్ రద్దు విషయమై **ఐ.వి.** ప్రసంగం ఉపాధ్యాయులలో చెరగని ముద్ర వేసింది.

కా॥ **ఐ.వి.** నిస్వార్థ పూరితుడు, ప్రజాక్షేమాన్ని కాంక్షించే వాడు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి కనుకనే, ఇటువంటి వ్యక్తి ఎమ్మెల్సీగా ఎన్నికయితే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లతో బాటు చిరుద్యోగులకు, నిరుద్యోగులకు మేలు కలుగుతుంది. కాబట్టి బడా వ్యాపార వేత్తలు, కార్పొరేట్లకు తలొగ్గి పాలక ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న నేపథ్యంలో....

ప్రజాహితాన్ని కాంక్షించే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల మిత్రులందరూ సంఘాలకతీతంగా, కుల- మత- ప్రాంతాలకతీతంగా **కా॥ ఇళ్ల వెంకటేశ్వర రావు** (ఐ.వి.) గారికి **మీ అమూల్యమైన ప్రథమ ప్రాధాన్యత ఓటు (1) వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.**

**కా॥ ఇళ్ల వెంకటేశ్వర రావు**

**1983లో సాధారణ టీచరుగా**
**1987లో మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా**
**1995 నుండి రాష్ట్ర కౌన్సిలర్‌గా**
**2000లో జరిగిన రజతోత్సవాల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ప్రధానకార్యదర్శిగా**
**2007 నుండి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా ప్రధానకార్యదర్శిగా**
**2014 రాష్ట్ర విభజనతర్వాత నుండి 2017 డిసెంబర్ వరకు రాష్ట్ర అధ్యక్షునిగా, జెఏసి సెక్రటరీ జనరల్‌గా 2014-2018**
**ఎస్‌టిఎఫ్‌ఐ ఉపాధ్యక్షునిగా, కార్యదర్శిగా**

# తరగతి నియంత్రణ

**తరగతి గదిలో దండన లేకుండా విద్యార్థులను నియంత్రించడం ఎలా?**

ఉపాధ్యాయులుగా తరగతి గదిలో బోధనలో సఫలం కావాలంటే మనం చెప్పేది పిల్లలు వినాలి. వినాలంటే పిల్లలు మాట్లాడకూడదు, దిక్కులు చూడకూడదు. ఏకాగ్రతగా ఉండాలి. ఏకాగ్రత అంటే ఏమిటి? శ్రద్ధగా, ఆసక్తిగా, వినాలనే కోరిక మనసులో ఉండడం. అంటే, పిల్లలు.... వాళ్ళను వాళ్ళే నియంత్రించుకోవడం అన్నమాట. ఇలాంటి పరిస్థితి పిల్లల్లో కలిగేలా చేయడమే "తరగతి నియంత్రణ". దండన లేకుండా ఈ నియంత్రణ సాధించడానికి వారిని మనవైపు ఆకట్టుకోవాలి. అలా ఆకట్టుకోవాలంటే.,

1. విద్యార్థులందరినీ అనుక్షణం పరిశీలిస్తూ ఉండాలి. వారు మాట్లాడుతున్నా, సహనంతో వింటూ చిరునవ్వు ప్రదర్శిస్తూ ఉండాలి. కొంత సేపటికి వారు కూడా నవ్వుతూ నెమ్మదిగా మాటలు ఆపేస్తారు. అప్పుడు మనం చెప్పాలకున్న విషయాలను ఆసక్తిగా బోధిస్తే తప్పకుండా లీనమైపోతారు.
2. ఒక నీతి పద్యాన్ని రాగంతో పాడండి. వారికి తెలియకుండానే మాటలు ఆపేసి మనవైపు చూస్తూ పద్యాన్ని ఆస్వాదిస్తారు. తదుపరి మనం చెప్పే విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తారు. (చక్కగా రాగయుక్తంగా పాడలేని వారు ప్రత్యామ్నాయంగా నేటి కాలంలో మనకు అందుబాటులో ఉండే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే. సెల్‌ఫోన్/ల్యాప్‌టాప్/ ట్యాబ్....ఇలా...)
3. అభినయంతో గేయాన్ని అర్ధ, భావన, రాగ యుక్తంగా నిదానంగా పాడి చూండి. పిల్లలు మెస్మరైజ్ అవుతారు.
4. ఇలా...ఇంకా...కథను హావ, భావాలతో చెప్పడం ప్రారంభించి చూడండి. (రాకపోతే మనం ముందు ఇంటి వద్ద నేర్చుకోవాల్సిందే. ఎందుకంటే ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు కదా! పిల్లల కోసం మనం సాధన చేయాలి.
5. బోర్డుపై సులభమైన చిన్నచిన్న బొమ్మలను (వారు వేసుకోగలిగేవి) నిదానంగా రంగు చాక్‌పీస్‌లతో వేస్తూ పిల్లల్ని నిశ్శబ్దంగా ఉంచవచ్చు.
6. పిల్లలకు సులభంగా అర్థమయ్యే చిన్నచిన్న జోక్స్ చెప్పవచ్చు. (సేకరించి రాసి పెట్టుకోవచ్చు)
7. చిన్న చిన్న మిమిక్రీలు చేయవచ్చు. ఉదా: నాలుకను లోపల మడత పెట్టి మాట్లాడండి. మాటలు దంతాలు లేని ముసలి వారిలాగా అనిపిస్తాయి. పక్షుల కూతలు జంతువుల అరుపులు వంటివి పిల్లలు కూడా మిమిక్రీ చేస్తోంది.
8. వెంట్రిలాక్విజమ్ చేయవచ్చు. అనగా మాట్లాడే బొమ్మలా పెదవులు కదిలించకుండా మాట్లాడడం. ఇది ఉపాధ్యాయులు ఎవరైనా చిరు ప్రయత్నంతో చేయగలరు.
9. సెల్‌ఫోన్‌లో పిల్లలకు పనికివచ్చే వీడియోలు చూపవచ్చు.
10. అట్ట ముక్కలు / తెల్ల కాగితాలు/ చార్టులలో కలర్ స్కెచ్‌లతో ఓ పద్యమో, గేయమో నిదానంగా గుండ్రంగా రాస్తూ పిల్లలు దగ్గరికి వచ్చి గమనించేలా చేయవచ్చు. మాటలాపి మనవైపు ఆకర్షింపబడతారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు దగ్గరగా క్రింద కూర్చోగలిగితే మంచిది.
11. చిత్రాలు చూపించడం ద్వారా కూడా కథలు చెప్పవచ్చు.
12. రంగు కాగితాలు దగ్గర ఉంచుకుని కత్తెరతో కొన్ని బొమ్మలు కట్ చేయడం. ఇలా... ఆలోచిస్తే ఎన్నో.

**ఇవి కాక, ఇంకా మాట్లాడే పిల్లలను నియంత్రించడానికి మనం కొన్ని సైగలను కూడా అలవరవచ్చు**

1. నెంబర్లు లెక్కించడం....ఒకటీ, రెండూ, మూడు...ఇలా...
2. చేతి వేళ్ళను చూపించి ఒక్కొక్క వేలునూ ఎత్తుతూ (లెక్కిస్తున్నట్లు) చూపించవచ్చు.
3. కొన్ని నిముషాలు మౌనంగా నిశ్శబ్దంగా ఉండడం. ఇలా అలవాటైతే తరువాత కొంత కాలానికి పిల్లలు, వారికి తెలియకుండానే నిశ్శబ్దం పాటించగలరు.
4. ప్రశ్నలకు జవాబులు అడిగేటప్పుడు 'గుంపులో గోవింద' లాగా జవాబులు చెప్పనీయకూడదు. అది కూడా తరగతి నియంత్రణను హరిస్తుంది. ఒక్కొక్కరే జవాబు చెప్పేలా చేయాలి. అందుకు చేయి పైకెత్తడం ఒక సూచనగా తీసుకుంటే, మనకు కంఠశోష తప్పుతుంది. (ప్రశ్న అందరికీ వేయాలి. జవాబు మాత్రం ఒక్కరినే చెప్పనివ్వాలి)
5. పిల్లలందరికీ సమ ప్రాధాన్యత ఇవ్వాలి. వాళ్ళకు మనం సమ ప్రాధాన్యం ఇస్తున్నామనే నమ్మకాన్ని పిల్లల్లో కలగించాలి.
6. మాట్లాడుతూ ఉన్న పిల్లలవైపు కోపంగానో, చిరాకుగానో చూడకుండా చిరు నవ్వుతో చూడాలి.

ఇలా ఉపాధ్యాయులందరికీ తప్పనిసరిగా ఏవో కొన్ని కళలు, చిట్కాలు తెలిసి ఉంటాయి. ఎవరికి వచ్చినవి వారు ప్రయత్నించవచ్చు. పిల్లలను మనవైపుకు ఆకర్షించవచ్చు. దండన లేకుండా తరగతిని నియంత్రించవచ్చు.

పిల్లలే అల్లరి చేస్తారు. అల్లరి చేయనివారు పిల్లలే కాదు.... ప్రతి పిల్లవాడికీ దండించకుండా, శిక్షించకుండా చదువు వచ్చేలా చేయాలని అనుకునే ఉపాధ్యాయులు ఆలోచిస్తారు. అనుభవంతో టెక్నిక్స్ కనిపెడతారు. సులభ బోధన చేయగలుగుతారు. ఆలోచించే ఉపాధ్యాయులు తమ తరగతిని నియంత్రణ చేయగలరు.

**ఎం.శ్రీనివాసులు**
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా

# నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే (NAS)- విశ్లేషణ



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (NCERT)దేశ వ్యాప్తంగా జాతీయ అచీవ్‌మెంట్ సర్వే (NAS)ను ఫిబ్రవరి 5, 2018న 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించింది. దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాల్లో 610 జిల్లాలలోని ఎంపికచేసిన పాఠశాలలో ఈ సర్వే నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో 1029 ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో సర్వే నిర్వహించారు. 36,109మంది విద్యార్థుల ప్రతిభను గణితము, సైన్సు, సోషల్ స్టడీస్, ఇంగ్లీషు మరియు మోడరన్ ఇండియన్ లాంగ్వేజస్(MIL)లలో పరిశీలించారు. ఈ సర్వే ఫలితాలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (NCERT) వారు నవంబరు నెలలో విడుదల చేశారు. ఈ సర్వే ఫలితాలను విశ్లేషించినప్పుడు పలు ఆసక్తికర అంశాలు వెలుగులో వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి చదువుచున్న విద్యార్థుల సామర్థ్యాల సగటు స్కోరు, జాతీయ సగటు స్కోరుకంటే అధికంగా ఉన్నది. పరీక్షించిన 5 సబ్జెక్టులలో మోడరన్ ఇండియన్ లాంగ్వేజస్ (MIL)మినహా మిగిలిన నాలుగు సబ్జెక్టులలో విద్యార్థుల ప్రతిభ మెరుగుగా ఉన్నది. గణితంలో జాతీయ సగటు 34% ఉండగా, రాష్ట్ర సగటు 41%గా ఉన్నది. సైన్సులో కూడా జాతీయ సగటు 34% ఉండగా, రాష్ట్ర సగటు 41% ఉంది. సాంఘిక శాస్త్రంలో జాతీయ సగటు 38% కాగా రాష్ట్ర సగటు 43% మరియు ఇంగ్లీషు బాషలో జాతీయ సగటు 36% కాగా రాష్ట్ర సగటు 43%గా వుంది. మోడరన్ ఇండియన్ లాంగ్వేజస్‌లో మాత్రం జాతీయ సగటు 49% కంటే, రాష్ట్ర సగటు 43తో వెనుకబడి వుంది.

| సబ్జెక్టు | జాతీయ సగటు శాతం | రాష్ట్ర సగటు శాతం |
|---|---|---|
| గణితం | 34 | 41 |
| సైన్సు | 34 | 41 |
| సోషల్ | 39 | 43 |
| ఇంగ్లీషు | 36 | 43 |
| MIL | 43 | 49 |

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాలవారీగా విద్యార్థుల సామర్థ్యాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో దాదాపు సమానంగా ఉన్నాయి. గణితము మరియు సైన్సులో విద్యార్థుల సామర్థ్యాలు రెండు ప్రాంతాలలో సమానంగా ఉన్నాయి. సాంఘిక శాస్త్ర అధ్యయనంలో మాత్రం పట్టణ ప్రాంత విద్యార్థులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకన్నా కొద్దిగా వెనుకబడి ఉన్నారు. ఆంగ్లభాషా మరియు మోడరన్ ఇండియన్ లాంగ్వేజస్ విషయాల్లో మాత్రము పట్టణప్రాంత విద్యార్థులు, గ్రామీణప్రాంత విద్యార్థులకన్నా ముందంజలో వున్నారు.

| సబ్జెక్టు | గ్రామీణ ప్రాంతం శాతం | పట్టణ ప్రాంతం శాతం |
|---|---|---|
| గణితం | 41 | 41 |
| సైన్సు | 41 | 41 |
| సోషల్ | 43 | 42 |
| ఇంగ్లీషు | 41 | 47 |
| MIL | 43 | 44 |

రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులలో బాలికలు, బాలురకంటే సామర్థ్యాలలో ముందంజలో ఉన్నారు. గణితంలో బాలికలు, బాలురు సమాన స్థాయిలో ఉన్నారు. సైన్సులో బాలికలు 42%, బాలురు 40%గా ఉంటే, మోడరన్ ఇండియన్ లాగ్వేంజస్‌లో బాలికలు 51%, బాలురు 48% సామర్థ్యాలు కలిగివున్నారు.

| సబ్జెక్టు | బాలికల శాతం | బాలుర శాతం |
|---|---|---|
| గణితం | 41 | 41 |
| సైన్సు | 42 | 40 |
| సోషల్ | 43 | 42 |
| ఇంగ్లీషు | 44 | 43 |
| MIL | 51 | 48 |

సామాజిక వర్గాలవారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తే షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు ఇతరులకంటే వెనుకబడి ఉన్నారు. ప్రత్యేకించి సామర్థ్యాలలో వెనుకబాటు షెడ్యూలు తరగతుల విద్యార్థులలో ఎక్కువగా కనిపిస్తున్నది.

| సబ్జెక్టు | ఎస్‌టి % | ఎస్‌సి % | బిసి % | ఓసి % |
|---|---|---|---|---|
| గణితం | 35 | 37 | 41 | 45 |
| సైన్సు | 37 | 38 | 41 | 44 |
| సోషల్ | 38 | 41 | 43 | 45 |
| ఇంగ్లీషు | 35 | 39 | 43 | 50 |
| MIL | 41 | 42 | 43 | 46 |

ఇక సర్వేచేసిన పాఠశాలల్లో 91% సైన్సు ప్రయోగశాలలు, 48% పాఠశాలలు గణిత ప్రయోగశాలలు, 90% పాఠశాలలు గ్రంథాలయాలను కలిగి వున్నాయి. అయితే వీటి వినియోగము మాత్రము అంతంతమాత్రముగానే ఉన్నది.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు 72%మంది ఉపాధ్యాయులు కేవలం వ్రాత పరీక్షలపై ఆధారపడుతున్నారు. 54% మంది మాత్రము అప్పుడప్పుడైనా ప్రాజెక్టు పనులు చేయించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్నారు.

రాష్ట్రంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో ఎక్కువమంది ఇంగ్లీషుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండగా, గణితానికి అత్యల్ప ప్రాధాన్యత ఇస్తున్నారు. సాంఘికశాస్త్రం, సైన్సు, మోడరన్ ఇంగ్లీషు లాంగ్వేజస్ వరుసగా రెండు, మూడు, నాల్గవ ప్రాధాన్యత సబ్జెక్టులుగా ఉన్నాయి.

నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేలోని ఈ అంశాలను విశ్లేషించినప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థుల అకడమిక్ సామర్థ్యాలు, జాతీయస్థాయి విద్యార్థుల సామర్థ్యాలతో పోల్చినప్పుడు కొంత మెరుగుగా కనిపిస్తున్నది. అయినప్పటికి రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంశాలవారీగా పరిశీలిస్తే అనేక

# ఐక్యఉపాధ్యాయ పత్రికల చందాదారులుగా చేరండి




**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆఫీసు బేరర్ల సమావేశం డోనులోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు రఘునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాల విషయంలో చందాదారులుగా చేరిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల యొక్క సంవత్సర కాలపరిమితి జనవరి 2019తో ముగుస్తుందని, అందువలన ప్రతి ఆఫీసు బేరర్ తప్పనిసరిగా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో వచ్చే సంవత్సరానికి వారిని రెన్యువల్ చేయించే బాధ్యత తీసుకోవాలని చర్చించడం జరిగింది. అదే విధంగా చందా దారుల సంఖ్య మరింత పెంచే దిశగా ఉపాధ్యాయులను ప్రోత్సహిం చాలని చర్చించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల గౌరవాధ్యక్షులు బొజ్జన్న, సహాధ్యక్షులు లక్ష్మిదేవి, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, లక్ష్మి, నాయక్, చంద్రమోహన్, అనురాధ మరియు యుటియఫ్ కార్యకర్తలు మూర్తి, నాగాంజనేయులు పాల్గొన్నారు.

### నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే (NAS)- విశ్లేషణ

సామాజిక, లింగ, ప్రాంతీయ అసమానతలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ముఖ్యంగా పట్టణ, గ్రామీణ విద్యార్థుల మధ్య అంతరాలు తొలగించేందుకు గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మరిన్ని మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించవలసి ఉన్నది. సామర్థ్యాలపరంగా షెడ్యూలు జాతులు, షెడ్యూలు కులాలు, వెనుకబడిన విద్యార్థుల వెనుకబాటు తగ్గించడానికి వారికి ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు, ఇంటి వద్ద నుండి పాఠశాలలకు హాజరయ్యే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాలి.

రాష్ట్రంలో 30%మంది విద్యార్థులు 5 కి.మీ.కంటే ఎక్కువ దూరం ప్రయాణించి పాఠశాలకు వస్తున్నట్లుగా సర్వే నివేదికలో పేర్కొనడం జరిగింది. వారికి పాఠశాల అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి.

ఏది ఏమైనా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (NCERT) నిర్వహించిన ఈ జాతీయ ఎచీవ్‌మెంట్ సర్వే ఫలితాలను పాఠశాల విద్యాశాఖ పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి, పాఠశాలల్లో గుణాత్మక మార్పులకు తగిన పరిష్కార మార్గాలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో ముఖ్యంగా సెకండరీ స్థాయిలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించాలి. పాఠశాల విద్యా విధానం మెరుగు పరచడానికి గతంలో వివిధ కమిటీలు సూచించిన విధానాలు విద్యారంగ నిపుణులు, మేధావులతో చర్చించి అమలు చేయాలి. కామన్ స్కూల్ సిస్టమ్ ఏర్పాటుకు విధివిధానాలు రూపొందించాలి.

# కె.రామచంద్రారెడ్డి ప్రథమ వర్ధంతి



**శ్రీకాళహస్తి :** యుటియఫ్ సీనియర్ నాయకుడు, చిత్తూరు జిల్లా పూర్వ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ప్రథమ వర్ధంతి సమావేశం శ్రీకాళహస్తిలోని బాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నల్లందుల గుణశేఖర్‌రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కె.సుబ్రహ్మణ్యం రెడ్డి, విశిష్ట అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ జ్ఞాన ప్రసునాంబ, జిల్లా కార్యదర్శులు మధు, దామోదరం శెట్టిలు విచ్చేశారు.

ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నల్లందుల గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముక్కుసూటితనం, నిజాయితీ, తనవారు, పరాయివారు అనే బేదం లేకుండా నిష్కర్షగా మాట్లాడే స్వభావం వల్ల ఎంతోమంది ఆయన అభిమానులైనారు. అంతే మంది కానివారు అయ్యారని సంఘంకోసం బంధు వర్గాలను కూడా లెక్కచేయనటువంటి నిస్వార్ధ సంఘ సైనికుడు, తన చివరి శ్వాస వున్నంతవరకు కూడా తిరుపతి సంఘ కార్యాలయంలోనే ఉన్నారని, కోరం లేకపోతే మండలాల ఎన్నికలను కూడా నిర్మోహమాటంగా వాయిదా వేసే వ్యక్తి అని, సంఘ పటిష్టతకు జిల్లాలోని నాయకులు మరియు కార్యకర్తలతో చక్కని అవినాభావ సంబంధం కల్గిన నాయకుడని సమావేశంనకు విచ్చేసిన కార్యకర్తలకు గుర్తుచేశారు.

ఈ సమావేశంకు మాధవయ్య నాయుడు, రాజవేలు, మార్కేండుయులు, సుజాత, చెంచయ్య, నాగేంద్రకుమార్, చలముని, ఈశ్వర్‌రెడ్డి, గుర్రప్ప, వెంకటకృష్ణ, నిరంజన్ కుమార్, గురవయ్య, విజయకుమార్, నాధముని, భాస్కర్‌రెడ్డి, అశోక్, శ్రీనివాసులు రెడ్డి, మణి, గుణశేఖర్, శివాజీ, హేమాంబరధర రావు, ఢిల్లీ బాబు, శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల శాఖకు కంప్యూటర్ బహూకరణ

**కోట :** యుటియఫ్ నెల్లూరు జిల్లా కోట మండల శాఖకు రూ.20,000/-లు విలువచేసే కంప్యూటర్‌ను యుటియఫ్ మండల కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణి బి.వాసంతి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యస్.కె.నుమాయిష్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు గతంలో కూడా మండల శాఖకు అనేక సందర్భములలో సహకరించారని గుర్తు చేశారు. అంతేకాక వారు మండల శాఖకు బలమైన కార్యకర్త అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జి.వి.రమణారెడ్డి, అధ్యక్షులు యస్.డి.రంతుల్లా, సహాధ్యక్షులు పేరారెడ్డి, ప్రధానకార్యదర్శి మనోహర్, మండల నాయకులు డి.వేళాంగణమ్మ, సి.సిద్దేశ్వరరావు, ఇ. శ్రీనివాసులు, పి.ప్రతాప్, యం.కోటేశ్వరరావు, ఇ.సుధాకర్ పాల్గొన్నారు.

### పండిత, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులు ఇవ్వాలి

పాఠశాల విద్యాశాఖలోని 10244 పండిత, 2603 పిఇటి పోస్టులు స్కూల్ అసిస్టెంట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తూ కేబినెట్ తీర్మానం చేసిన నేపథ్యంలో సదరు పోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రగారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### అప్‌గ్రేడ్ పోస్టుల్లో అర్హతగల వారికి ప్రమోషన్స్ ఇవ్వాలి

అప్‌గ్రేడ్ చేస్తున్న పండిత, పిఇటి పోస్టుల్లో కేటగిరి-3లో అర్హతలు కలవారికి ప్రమోషన్స్ ఇవ్వాలి. ప్రస్తుత సర్వీస్‌రూల్స్ జిఓలపై స్టాటస్కో కొనసాగుతున్నందున విద్యాశాఖలో ఉన్న 73,74 జిఓల ఆధారంగా కోర్టు అనుమతితో అడ్‌హాక్ రూల్స్ రూపొందించి యాజమాన్యాల వారీగా అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖమంత్రి, విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఇంటి అద్దె అలవెన్స్ అమలు చేయాలి

2015 పిఆర్‌సి కమిటీ రిపోర్టులో కొన్ని పట్టణాలకు జనాభా ప్రాతిపదికన ఇంటి అద్దె అలవెన్స్‌లు పెంచడమైనది. అలా పెరిగిన ఇంటి అద్దెను ఆయా పట్టణాల్లో పిఆర్‌సి జిఓ ఇచ్చినప్పటి నుండి అమలు చేయాలని ఆర్థికశాఖ కార్యదర్శిగారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### యుజిడి, పిఇటిలకు ట్రైనింగ్ అవకాశం కల్పించాలి

పాఠశాల విద్యాశాఖలో 2603 పిఇటిలో అన్ని ఎస్‌ఏ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తున్న నేపథ్యంలో పిడి పోస్టులకు అర్హతలు లేని యుజిడి పిఇటిలకు బి.పి.ఇడి కోర్సు చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు గారికి, ప్రత్యేక ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ గారికి, కమీషనర్ కె.సంధ్యారాణి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. యుజిడి పిఇటిలకు 6 నెలలపాటు బ్రిడ్జి కోర్సు నిర్వహించాలి లేదా డిస్టెన్స్ మోడ్‌లో వేసవి సెలవుల్లో బి.పి.ఇడి కోర్సు పూర్తి చేయుటకు యూనివర్శిటీలో కోర్సులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

### ఐటిడిఏ పరిధిలో హెచ్‌ఎంలను డిడిఓలుగా కొనసాగించాలి

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలు కొనసాగించాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్ గార్లను కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది.

గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చిన జిఓ 132ను రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కోరడమైనది. ప్రధానోపాధ్యాయు లకు బదులు ఏటిడబ్ల్యుఓలకు డ్రాయింగ్ అధికారాలు ఇవ్వడం పాలనా పరమైన సమస్యలు తలెత్తుతాయని ప్రాతినిధ్యం చేయడమైనది.

### మున్సిపల్ విద్యలో అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి



పి.బాబురెడ్డి

మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇస్తూ రివైజ్డ్ షెడ్యూల్ ఇవ్వాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్ గారిని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. అప్‌గ్రేడ్ పోస్టుల భర్తీ విషయంలో విద్యాశాఖలో అమలులో ఉన్న ఉత్తర్వులు పాటించాలని కోరడమైనది. ప్రమోషన్స్‌కు అవసరమైన సీనియార్టీ లిస్టులపై అప్పీల్సు సరిచేయాలి. సీనియార్టీ లిస్టులు మెరిట్-కం-రోష్టర్ పద్ధతిలో తయారు చేయాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సిఎస్ఎస్ ఖాతాలోని సొమ్ములకు వడ్డీ చెల్లించాలి

మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు 010 జీతాలు వచ్చిన 01.04.2009 తర్వాత పెరిగిన డిఏ అరియర్స్ సిఎస్ అకౌంట్స్‌లో జమ చేశారు. సదరు అరియర్స్ సొమ్ము తిరిగి చెల్లించే సందర్భంలో వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### 2008 డిఎస్‌సి హామీపత్రాల ఉపాధ్యాయులకు పిఆర్‌సి తేదీ నుండి అరియర్స్ చెల్లించాలి

2008 హామీ పత్రాల ఉపాధ్యాయులకు వేతన సవరణ జరమని ఇచ్చిన 140 జిఓ తేదీ నుండి మాత్రమే అమలు చేయాలంటూ విద్యాశాఖ ఇచ్చిన మెమో నం. 350684 రద్దు చేయాలని విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి మరియు ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది. జిఓ 140 ప్రకారం 90 శాతంమంది పైగా అరియర్స్ తీసుకున్నారని ఇప్పుడు విద్యాశాఖ ఇచ్చిన మెమోలో అరియర్స్ చెల్లించరాదని తెలపడం ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు భిన్నమైనవని వెంటనే సదరు మెమో రద్దు చేయాలని ఆర్థికశాఖ అధికారులను కోరడమైనది.

### అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలి

విద్యాశాఖ విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలని, ఎప్పటికప్పుడు మార్పులు చేయరాదని విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

ప్రభుత్వమే ప్రత్యేక సెలవులు ప్రకటించి వాటి స్థానంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇచ్చిన ఆప్షనల్ సెలవులు, లోకల్ హాలీడేలు ఇవ్వరాదని కొందరు డిఇఓలు మౌఖిక ఆదేశాలు ఇవ్వడం పరస్పర విరుద్ధంగా ఉందని, ఈ పద్ధతిని విరమించుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆప్షనల్, లోకల్ హాలీడేలు ఇచ్చే అధికారం ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** నాకు పిఆర్‌సి అరియర్ తాలూకా రావలసిన అమౌంట్‌కంటే తక్కువ వచ్చింది. మళ్ళీ బిల్లుచేసే అవకాశం వుందా? తెలియ జేయగలరు.

**– షేక్ జాని, మొగల్తూరు, ప॥గో॥**

**జవాబు :** మీకు పొరపాటుగా తక్కువ మొత్తానికి బిల్లు చేసుంటే ఆ విషయాన్ని తెలుపుతూ డ్రాయింగ్ ఆఫీసర్ ప్రొసీడింగ్స్ ఇచ్చి మిగిలిన మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు.

**ప్రశ్న :** నేను 01.01.1997న ఎస్‌జిటిగా చేరాను. 01.07.1997 నుండి 31.03.1998 వరకు మరియు 01.10.1998 నుండి 31.10.1998 వరకు జీత నష్టపు సెలవు పెట్టుకొని వున్నాను. 01.01.1997 నుండి పనిచేసిన కాలానికి ఇ.ఎల్.జమ చేస్తారా?

**– వై.పి.విజయ్, కర్నూలు**

**జవాబు :** ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనల ప్రకారం సంపాదిత సెలవు డ్యూటీ పీరియడ్‌కు జమ చేయవలసి వుంటుంది.

**ప్రశ్న :** వేసవి సెలవులలో ఎంఇఓ కార్యాలయంలో సర్వీస్ రిజిష్టర్, బిల్లులు చేసిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు వస్తుందా?

**– బి.సి.హెచ్.వి.సూర్య నారాయణ, రెడ్డిగూడెం,కృష్ణా జిల్లా**

**జవాబు :** బిల్లులు, ఎస్‌ఆర్‌ల బాధ్యత ఉపాధ్యాయులది కాదు. కాని వేసవి సెలవులలో మీ ఎంఇఓ ఆ విధమైన డ్యూటీ చేయమని ఉత్తర్వులు ఇస్తే జిఓ 35; తేది.16.01.1981 ప్రకారం మీకు సంపాదిత సెలవు జమచేయవలసి వుంటుంది.

**ప్రశ్న :** హైస్కూల్ ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తే హెచ్ఎం అలవెన్స్ ఇస్తారా?

**– వి.మూర్తి, తణుకు, ప॥గో॥**

**జవాబు :** ఎఫ్ఆర్ 49 ప్రకారం ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయుడిగా 15 రోజులు అంతకన్నా ఎక్కువ కాలం పనిచేస్తే ఎఫ్ఏసి అలవెన్స్ మంజూరు చేయబడుతుంది.

**ప్రశ్న :** 2014-15 సం॥లోని పిఆర్‌సి అరియర్ ఈ సంవత్సరంలో ఇస్తున్నారు. కాబట్టి ఈ సంవత్సరం ఇన్–కం–టాక్స్‌లో ఆ మొత్తం చూపించాలా అవసరం లేదా?

**– ఎస్.చంద్రమోహన్, మడకశిర, అనంతపురం**

**జవాబు :** చూపించాలి. అయితే ఆ మొత్తాన్ని 2014–15కు సర్దుబాటు చేసుకొంటూ ఫారం–10ఇ సమర్పించి ఆదాయపు పన్నులో వెసులుబాటు పొందవచ్చు.

**ప్రశ్న :** ఒకే డిఎస్‌సికి చెందిన A,B అను ఇరువురు ఉపాధ్యాయులలో A అను ఉపాధ్యాయుడు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతి రిలింక్విష్ చేశారు, B పదోన్నతి స్వీకరించారు. తదుపరి A పదోన్నతి పొందారు. B ఉపాధ్యాయుడు A ఉపాధ్యాయుడితో స్టెప్అప్ పొందవచ్చునా?

**– కె. వెంకటేశ్వరరావు, విస్సన్నపేట**

**జవాబు :** అవకాశం లేదు. సీనియర్ అయిన ఉపాధ్యాయుడు ప్రస్తుత కేడర్‌లో మరియు ఫీడర్ కేడర్‌లో రెండింటిలోను సీనియర్ అయివుండాలి.

**ప్రశ్న :** ఏ.పి.జి.ఎల్.ఐ. పెంపుదలకు ఏ సర్టిఫికెట్లు జతచేయాలి. ఎంత వరకు పెంపుదల చేసుకోవచ్చు.

**– వీరేంద్ర, కడప**

**జవాబు :** మూలవేతనంలో 20% వరకు పెంపుదల చేసుకోవచ్చు. మీ మూలవేతనం ప్రకారం చెల్లించవలసిన మొత్తం చెల్లించేటట్లయితే ఎలాంటి సర్టిఫికెట్లు జతపరచనవసరం లేదు. అంతకుమించి పెంచుకొనేటట్లయితే గుడ్‌హెల్త్ సర్టిఫికెట్ జత చేయవలసి వుంటుంది.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయిని సర్వీస్ మొత్తం మీద 260 రోజులు కమ్యూటెడ్ సెలవుగా వాడుకొన్నారు. ప్రస్తుత హెచ్ఎం గారు 240 రోజులకు మించి వాడుకొనరాదని అదనంగా మంజూరు చేసిన రోజులకు అర్ధజీతపు సెలవుగా మారుస్తామని, ఆ మొత్తాన్ని తిరిగి కట్టాలని అంటున్నారు. సమంజసమేనా?

**– బి.మేరి సుహాసిని, నెల్లూరు**

**జవాబు :** సమంజసమే. ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు Rule 15 B(i) ప్రకారం సర్వీసు మొత్తం మీద 240 రోజులు మాత్రమే కమ్యూటెడ్ సెలవుగా వాడుకోవాలి. మీకు అదనంగా కమ్యూటెడ్ చేసిన 20 రోజులకు అర్ధజీతపుగా మార్చి ఆ తేడాను రికవరి చేస్తారు.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# జిల్లాల కౌన్సిల్ సమావేశాలు

### శ్రీకాకుళం జిల్లా

**టెక్కలిలో జిల్లా కౌన్సిల్ సమావేశాలు**

నవంబర్ 18న టెక్కలి యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహన రావు అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు.

జిల్లా కౌన్సిల్ సమావేశంను రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ప్రారంభిస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటియఫ్ నికరంగా కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యవక్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి, ప్రమోషన్లు చేపట్టాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, 500పైగా విద్యార్థులు కలిగిన ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసి టిజిటి, పిజిటి డెప్యూటీ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్ పోస్టులు మంజూరు చెయ్యాలని, ప్రతి నియోజక వర్గానికి ఒక డెప్యూటీ విద్యాశాఖాధికారిని, యాజ మాన్యాలవారీగా నియమించాలని, జిల్లాకు ఇద్దరు డిఇఓలను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ 34% ఐ.ఆర్. (ఇంటీరియం రిలీఫ్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ మహిళా ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

ముందుగా జాతీయ పతాకాన్ని వి.సింహాచలం, యుటియఫ్ పతాకాన్ని కె.కామేశ్వరరావు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎస్.జగదీశ్వర రావు ఆవిష్కరించారు. సమావేశంనకు జిల్లా కార్యదర్శి పి.ధర్మారావు ఆహ్వానం పలికారు. కౌన్సిల్ సమావేశంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు ఆరిక భాస్కర రావు, బి.చిట్టిబాబు, డి.ప్రకాశరావు, కె.వి.శ్రీరామమూర్తి, ఎల్. బాబూరావు, కె.గౌరునాయుడు, కోరాడ వైకుంఠరావు, చంద్రరావు, వై.ఉమాశంకర్, జి.కోదండరావు, హెచ్.అన్నాజీరావు, జె. చినబాబు, పి.సూర్యప్రకాష్, పి.వాసు, ఆర్.సుశీల, జి.శారద, రాష్ట్ర కౌన్సిలర్స్ టి.వైకుంఠరావు, జి.సురేష్, ఎల్.వి.చలం, ఎల్.శ్రీనివాస రావు, సిహెచ్.వైకుంఠరావు పాల్గొన్నారు.

యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.జానకీరామయ్య, బి.జనార్ధనరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.నీలయ్య, ఎం. పద్మనాభరావులు సంఘీభావ సందేశాలిచ్చారు. సమావేశంలో 38 మండల, 3 పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు 550మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విజయనగరం జిల్లా

**పదోన్నతులు ఇచ్చి విద్యారంగాన్ని కాపాడండి**

విజయనగరం యుటియఫ్ 12వ జిల్లా కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 2న స్థానిక యూత్ హాస్టల్‌లో జరిగాయి. తొలుత యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. కౌన్సిల్ సమావేశాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రారంభిస్తూ విద్యారంగం పటిష్టంగా ఉండాలంటే ఇప్పటికైనా అడ్‌హాక్ సర్వీసురూల్స్ అమలు చేసి పదోన్నతుల ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఉపాధ్యాయులు, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. అయినా పెద్దఎత్తున పోరాటాలుచేసి కొన్ని ఫలితాలను సాధించుకున్నామని, సిపిఎస్ ప్రధాన సమస్యగా వుందని, భవిష్యత్‌లో సిపిఎస్ రద్దుకు పోరాటాలు ఉధృతం చేద్దామని పిలుపు నిచ్చారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ విద్యారంగ రక్షణకు ఉద్యమాలే శరణ్యమన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి సంవత్సరం పాటు జరిగిన కార్యకలాపాల రిపోర్టును ప్రవేశ పెట్టారు. ఆర్థిక నివేదికను రమేష్‌చంద్ర పట్నాయక్, ఆడిట్ రిపోర్టును ఎస్.నాగరాజు ప్రవేశ పెట్టారు. జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారి కె.ఎస్.ఎస్. ప్రసాద్ నిర్వహించారు.

### విశాఖపట్నం జిల్లా

**ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి**

యుటియఫ్ విశాఖపట్నం జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 18న పెదగంట్యాడలోని బాబూ జగజ్జీవన్‌రామ్ వెల్ఫేర్ సెంటర్‌లో జరిగింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.సాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న పోకడలను వివరించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఒక పక్క హక్కులకోసం పోరాడుతూనే, మరొక వైపు బాధ్యతలను నిర్వర్తించడంలో యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ముందుడాలన్నారు. యుటిఎఫ్ లక్ష్యాలను, ఆశయాలను సాధించడానికి ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోడానికి భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పూర్వ జిల్లా అధ్యక్షులు కె.కె.జాజులు అధ్యక్షత వహించిన ఈ కౌన్సిల్ సమావేశంలో పూర్వ ప్రధాన కార్యదర్శి వై.ఎ.ఆర్.కె.ప్రసాద్ కార్యదర్శి నివేదికను, పూర్వ కోశాధికారి టి.అప్పారావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. తదనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

### పశ్చిమగోదావరి జిల్లా

**11వ పి.ఆర్.సి, ఐ.ఆర్ ప్రకటించాలి.-యుటియఫ్**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటియఫ్) పశ్చిమ గోదావరి జిల్లా నూతన కౌన్సిల్ సమావేశాలు నవంబరు 10,11 తేదీలలో తాడేపల్లిగూడెంలో జరిగాయి. సమావేశాలను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ ప్రారంభించారు. సమావేశాలకు జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్‌సి ఈనెల జులై నెల నుండి అమలు చేయవలసిన అవసరం ఉంది కాని పిఆర్‌సి కమిటీ నివేదిక రాలేదు కావున ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంటిరియమ్ రిలీఫ్(ఐఆర్)ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని, అడహక్‌రూల్స్ రూపొందించి నెలవారీ ప్రమోషన్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక స్పృహతో సైంటిఫిక్ టెంపర్‌తో పనిచేయాలన్నారు. విద్యార్థులలో మూఢ విశ్వాసాలను వీడే విధంగా బోధన చేయాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ గత కౌన్సిల్ నుండి ఇప్పటి వరకు జరిగిన కార్యకలాపాలను వివరించారు. జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాటం చేయడానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కనక దుర్గ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి అయిన ఐ.వెంకటేశ్వర రావు విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్.జగన్మోహనరావు, సహాధ్యక్షులు ఎ.కె.వి.రామభద్రం, కె.హరిప్రియ, కోశాధికారి జి.వి.సూరపరాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రామకృష్ణ, ఎస్.జయప్రభ, జిల్లా కార్యదర్శులు ఎం.వి.శ్యాంబాబు, వి.శంకరుడు, ఎం.ఐ.విజయ్ కుమార్, ఆర్.రవికుమార్, బి.సుభాషిణి, పి.శ్రీనివాస్, పి.శివప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, ఎన్.సువర్ణరాజు, ఎ.విక్టర్, సి.హెచ్.పట్టాభి రామయ్య, ఐ.వి.సత్యం, ఎస్.రత్నరాజు, వి.డి.గంగా ధరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### గుడివాడలో జిల్లా కౌన్సిల్ సమావేశాలు

గుడివాడ పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పి.వెంకటేశ్వరరావు సభాప్రాంగణంలో యుటిఎఫ్ జిల్లా 44వ నూతన కౌన్సిల్ సమావేశాలు ఘనంగా జరిగాయి.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.పి మనోహర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్‌లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దానికి తగ్గట్టుగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.

కార్పోరేట్‌కు పెద్ద పీట వేసేందుకు రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేత నిర్ణయం మానుకోవాలని హితవు పలికారు. ఇంటికో ఉద్యోగం వాగ్దానం వట్టి బూటకమని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలో 2.12లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా స్థానాలను కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో భర్తీ చేయటం దారుణమన్నారు. సుమారు 3లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వారిని క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు రాష్ట్రంలోని ప్రతిపక్షాలన్నీ సమ్మతం తెలిపాయని, అధికారంలో ఉన్న తెలుగుదేశం వెంటనే తన నిర్ణయాన్ని తెలపాలన్నారు. తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో టిడిపి అక్కడ సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, ఇక్కడ కూడా అదే తరహాలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇవ్వలసిన సైకిళ్ళు, నాప్‌కిన్‌లను వెంటనే ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 69వేల పాఠశాలలకు గాను కేవలం 69మంది డివైఇవోలు మాత్రమే ఉన్నారని, వెంటనే డివైఇఒ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి మున్సిపాల్టీకు ప్రత్యేకంగా డివైఇఒను నియమించాలని కోరారు. తొలుత 52మండల శాఖల ప్రతినిధులు తన నివేదికలను సభ ఎదుట ఉంచారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శులు టి.సీతారామయ్య, బండి గోవర్ధనరావు, కె.ఎల్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఘనంగా జరిగిన గుంటూరు జిల్లా కౌన్సిల్ సమావేశాలు

యుటియఫ్ గుంటూరు జిల్లా కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 24,25 తేదీలలో వినుకొండలో జరిగాయి. మొదటి రోజు ప్రతినిధుల సభ, రెండవరోజు జనరల్‌సభ, నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

24వ తేదీ ఉదయం జాతీయ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం ఆవిష్కరించగా యుటియఫ్ పతాకాన్ని జిల్లా ఉద్యమం లో సీనియర్‌గా ఉన్న వినుకొండ ప్రాంతానికి చెందిన బి.కొండయ్య, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఆవిష్కరించారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు-సమాజ, పాలసీ కట్టుబడి ఉండి పాఠశాలల అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి స్ఫూర్తిదాయకమైన ఉప న్యాసం చేశారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ విశ్లేషకులు కె.నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యారంగ పరిస్థితిని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకోవటంలో ఉపాధ్యాయుల కృషి పెరగాలన్నారు.

జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు సంఘం అవసరాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి యం.హనుమంత రావు కార్యదర్శి నివేదికను, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ఆర్థిక నివేదికను, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ ఆడిట్ నివేదికను, జిల్లా కార్యదర్శి జి.శివపూర్ణయ్య ఐక్యఉపాధ్యాయ పత్రిక రిపోర్టును ప్రవేశ పెట్టారు.

ప్రతినిధుల చర్చలలో దాదాపు 35 శాఖలు పాల్గొన్నాయి. రాత్రి 8 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. తొలిరోజు ప్రతినిధుల సభలో దాదాపు 325మంది పాల్గొన్నారు.

25వ తేదీ ఉదయం వినుకొండ యుటియఫ్ ప్రాంతీయ శాఖల కార్యాలయం నుండి ఉపాధ్యాయుల భారీ ర్యాలీ వేదిక వద్దకు చేరింది. అనంతర జరిగిన విద్యా సదస్సులో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయకపోతే ఛలో అసెంబ్లీకి పిలుపు ఇస్తామని చెప్పారు. లౌకిక, ప్రజాతంత్ర శక్తులు, చట్టసభల్లోకి వెళ్ళడం జరిగితే అందరికీ న్యాయం జరుగు తుందన్నారు.

సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ఏ.గఫూర్ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్పు చేశారని, మిగిలిన అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ఐక్యపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ సామాజిక స్పృహ కలిగిన సంఘంగా అనేక సామాజిక సమస్యలపై పోరాడాలని పిలుపు నిచ్చారు.

మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పల్నాడు ప్రాంతం బాగా వెనుకబడి ఉందని, అక్షరాస్యత 56% దాటలేదన్నారు. యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య సరళీకరణ విధానాల వలన అన్నీ ప్రైవేట్, కార్పొరేట్ వశమవుతు న్నాయని పోరాటాలతో వీటిని అడ్డుకోవాలన్నారు. ఇంకా విద్యా సదస్సులో వినుకొండ శాసన సభ్యులు జి.వి.ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మక్కెన మల్లికార్జునరావు, వైసిపి వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

(తరువాయి 25 పేజీలో)

# నివేదికలు - చర్చలు


పి.బాబురెడ్డి కార్యదర్శి నివేదిక
కె.శ్రీనివాసరావు ఆర్థిక నివేదిక
టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ఐక్యఉపాధ్యాయ
కె.సత్తిరాజు ఆడిట్ నివేదిక
ఎన్.తాండవకృష్ణ ప్రచురణల నివేదిక
ఎన్.వెంకటేశ్వర్లు స్టడీసర్కిల్
కె.విజయగౌరి మహిళా నివేదిక
కె.ఎస్.ఎస్.ప్రసాద్ తీర్మానాలు
జిల్లాలు చర్చలు
పి. అప్పారావు, శ్రీకాకుళం
ఆర్.మోహనరావు, శ్రీకాకుళం
ఎస్.మురళీమోహన రావు, విజయనగరం
జె.రమేష్‌చంద్ర పట్నాయక్, విజయనగరం
ఎం.డి.జాకిర్ అలి, విశాఖపట్నం
జి.చిన్నబ్బాయి, విశాఖపట్నం
డి.వి.రాఘవులు, తూ॥గో॥
టి.కామేశ్వరరావు, తూ॥గో॥
పి.జయకర్, ప॥గో॥
బి.గోపీమూర్తి, ప॥గో॥
జె.లెనిన్ బాబు, కృష్ణా
ఎస్.పి.మనోహర్‌కుమార్, కృష్ణా
ఎం.డి.గౌస్, గుంటూరు
కె.నాగమల్లేశ్వరరావు, గుంటూరు
ఎస్.రవి, ప్రకాశం
ఓ.వి.వీరారెడ్డి, ప్రకాశం
ఎన్.నవకోటేశ్వరరావు,నెల్లూరు
కె.ముత్యాలరెడ్డి, చిత్తూరు
జి.వి.రమణ, చిత్తూరు
షేక్ జాబీర్, కడప
రవికుమార్ కడప
జె.యల్లప్ప, కర్నూలు
జె.సుధాకర్, కర్నూలు
యం.సుధాకర్, అనంతపురం
ఎస్.వి.వి.రమణయ్య, అనంతపురం
ఎన్.నాగమణి, కర్నూలు
ఎన్.బోసుబాబు, ఏపిఎంఎస్‌టిఎఫ్




ప్రొ॥ కె.నాగేశ్వర్



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ




ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు



ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి



ఎమ్మెల్సీ రాము సూర్యారావు




విద్యా సదస్సులో ప్రసంగిస్తున్న జస్టిస్ చలమేశ్వర్ సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి



విద్యాసదస్సుకు హాజరైన ఉపాధ్యాయులు




డైరీ, క్యాలెండర్, 10వ తరగతి మోడల్ టెస్టు పేపర్లు ఆవిష్కరణ




పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఐ.వెంకటేశ్వరరావు, కె.ఎస్.లక్ష్మణరావులకు మద్దతు తెలుపుతున్న యుటియఫ్



కె.జోజయ్య, యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు



పి.బాబురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



కె.ఎస్.లక్ష్మణ రావు, మాజీ ఎమ్మెల్సీ



ఎస్‌టియఫ్‌ఐ పతావిష్కరణ



యుటియఫ్ పతావిష్కరణ

(20వ పేజీ తరువాయి)

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, సీనియర్ నాయకులు ఏ.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఇ.వెంకట రెడ్డి, బి.ప్రభాకరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు జి.విజయసారధి, బి.ఆదిలక్ష్మి, మండల విద్యాశాఖాధికారులు ఎస్.డి.జఫుల్లా, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

**ప్రకాశం జిల్లా**

### ఘనంగా జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశాలు

ప్రకాశంజిల్లా 44వ కౌన్సిల్ సమావేశాలు చాలా ఉత్సాహ భరితంగా నవంబర్ 10,11వ తేదీలలో చారిత్రక ఆనవాళ్ళకు నెలవైన "దొనకొండ"లో నిర్వహించుకోవడం జరిగింది. ప్రతినిధుల సభను మొదటిరోజు నిర్వహించుకున్నాం. 300మంది జిల్లాకౌన్సిల్ ప్రతినిధులు హాజరైనారు. జిల్లా కౌన్సిల్ ప్రారంభసభకు జిల్లాశాఖ అధ్యక్షులు యన్.రవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్రప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రస్తుత విద్యారంగ పరిణామాలను, సంఘం వివిధ విధానపరమైన అంశాల విషయంలో కలిగియున్న సూత్రబద్ధ వైఖరిని వివరించారు.

అనంతరం ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను కె.లక్ష్మీనారాయణ కుటుంబ సంక్షేమ పథక నివేదికను జె.కేశవరాజు ప్రవేశపెట్టడం జరిగింది. హాజరైన మహిళా ప్రతినిధు లతో ప్రత్యేక సమావేశాన్ని పి.రాజసులోచన, కె.ఉమా మహేశ్వరిల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి కర్తవ్యాలను నిర్దేశించుకోవడం జరిగింది.

రెండవరోజు జరిగిన విద్యా మరియు సి.పి.యస్ సదస్సుకు సుమారు 1000మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. సదస్సులో పాల్గొన్న గౌరవనీయ శాసన మండలి సభ్యులు వి.బాలసుబ్రమణ్యం, వై.శ్రీనివాసులు రెడ్డి ఉపన్యాసాలు ఉపాధ్యాయులను ఆలోచింపచేసేలా చేశాయి. రెండవ రోజు మధ్యాహ్నం నుండి జిల్లా ఎన్నికలను రాష్ట్రకార్యదర్శి బి.శ్రీదేవి, రాష్ట్రకోశాధికారి కె.శ్రీనివాసరావుల ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా జరిగింది.

**నెల్లూరు జిల్లా**

### విజయవంతమైన నెల్లూరు జిల్లా 44వ కౌన్సిల్ సమావేశాలు

యుటియఫ్ నెల్లూరు జిల్లా 44వ కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 24,25 తేదీల్లో విజయవంతంగా జరిగాయి. నవంబర్ 24న ఉదయం జాతీయ జెండాను సీనియర్ నాయకులు టి.కొండాచారి, ఎస్‌టిఎఫ్ఐ జెండాను గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, యుటియఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్యలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి పాల్గొని ఈ సంవత్సరకాలంపాటు సాగిన ఐక్య, స్వతంత్ర పోరాటాల ఫలితంగా స్పెషల్ టీచర్ల సర్వీసు ఏ.ఏ.ఎస్.కు, పెన్షన్‌ను సాధించుకున్నామని, ఉన్నతీకరణకు క్యాబినెట్ ఆమోదం లభించిం దని, మున్సిపల్ టీచర్ల బదిలీలు జరిగాయని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, అన్‌ట్రైన్డ్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, డిఎస్‌సి-2008 హామీ పత్రాల సమస్య పదోన్నతుల సమస్య పరిష్కార దిశగా ఉన్నాయని, సిపిఎస్ రద్దుకు నిర్ణయం ప్రకటించక పోతే మరో పోరాట కార్యక్ర మాన్ని చేపడతామని, తెలియజేశారు.

ఈ సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై పిడిఎఫ్ పక్షాన శాసన మండలిలో పోరాటం చేశామని, ప్రభుత్వం దాటవేత వైఖరి అవలంభిస్తుందని, రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చుతామన్న ఈ ప్రభుత్వం డిఎస్‌సిలో కోతలేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై ఏ పార్టీ ముందుకొస్తే ఆ పార్టీకి మద్దతునిచ్చే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు కార్యదర్శి నివేదిక, జిల్లా కోశాధికారి వి.వి.శేషులు ఆర్థిక నివేదికను, కుటుంబ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎ.మురళీధరరావు ఎస్‌డబ్ల్యుఎస్ నివేదికను, ఎస్‌డబ్ల్యుఎస్ కోశాధికారి జి.వి.భాస్కర్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలోని 46 మండల, రెండు పట్టణ, ఒక నగర శాఖలు చర్చల్లో పాల్గొనిరి. ఈ సదస్సులలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, సహాధ్యక్షులు వి.రమాదేవి, జి.జె.రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్, సిహెచ్.శ్రీహరి, టి.వాసుదేవరావు, సిఆర్‌ఎం లక్ష్మీ, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 25న కౌన్సిల్‌లో భాగంగా జరిగిన 'విద్యాసదస్సు'లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఢిల్లీ ప్రభుత్వం విద్యకు 26.46% నిధులు కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్ అందులో సగం కేటాయించిందని, సమాజాభివృద్ధికి విద్య కీలకమని, అభివృద్ధి చెందిన దేశాలన్నీ తిరిగేపాలకులు అక్కడ అభివృద్ధికి కారణమైన ప్రభుత్వ విద్యావిధానం ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యాసదస్సులో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కె.అజయ్ కుమార్, జెవివి జిల్లా అధ్యక్షులు వి.పెంచలయ్యలు పాల్గొని సందేశమి చ్చారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినది.

**చిత్తూరు జిల్లా**

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తాం

రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయడానికి కట్టుబడి వున్నామని, తెలుగు దేశం పార్టీ జాతీయ పార్టీ కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఒక విధంగా, మన రాష్ట్రంలో ఒక విధంగా వ్యవహరించమని రాష్ట్ర పరిశ్రమ మంత్రి ఎన్.అమరనాథ రెడ్డి తెలిపారు. నవంబర్ 25న స్థానిక అంబేడ్కర్ భవన్‌లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి అధ్యక్షతన జరిగిన యుటియఫ్ 43వ జిల్లా కౌన్సిల్ సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉపా ధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, డిఎస్‌సిలో ఉపాధ్యాయ ఖాళీలు ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే ఎక్కువగా ఉన్నాయని కాబట్టి పోస్టులను పెంచేం దుకు కృషి చేస్తామని తెలిపారు. చిత్తూరు శాసన సభ్యురాలు డి.ఏ. సత్యప్రభ, ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అభద్రతా భావానికి లోనుకాకుండా పనిచేసే పరిస్థితులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడివుందని తెలిపారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యా విధానంలో మార్పులకు ప్రభుత్వం నిజాయితీతతో వ్యవహరించాలని,

సిపిఎస్‌ను రద్దు చేయడానికి కమిటీలతో కాలయాపన చేయకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యతకూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి కె.పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో వస్తున్న పెనుసవాళ్ళను ఎదుర్కోవడానికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని, గుణాత్మక విద్యను అందించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త పులివర్తి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

రాష్ట్ర యుటియఫ్ ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అడ్‌హాక్ పదోన్నతులు ఇవ్వడం ద్వారా, డిఎస్‌సిలో ఉపాధ్యాయ ఖాళీల సంఖ్యను పెంచాలని, రూ. 398/ల స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ఎస్.గీర్వాణి చంద్రప్రకాష్, చిత్తూరు నగర మేయర్ శ్రీమతి కఠారి హేమలత, విజయం విద్యా సంస్థల చైర్మన్ తేజోమూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్య, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ, సీనియర్ నాయకులు ఎన్.సోమ చంద్రారెడ్డి, యం.సోమశేఖర్ నాయుడు, జి.శ్రీరామమూర్తి, పి.కోదండరెడ్డి, జి.రాధాకృష్ణ, ఎన్.రవిప్రకాశ్, డి.నిర్మల, పి.రమేష్‌నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఎస్. నాయుడు, జి.శ్రీనివాసులు, పి.ఉదయలక్ష్మి, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు విమర్శించారు. స్థానిక న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో జిల్లా కౌన్సిల్ సమావేశం విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీచర్ల సంక్షేమం కోసం కృషి చేయడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపట్ల నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. సిపిఎస్ పైన వేసిన కమిటీని రద్దు చేసి వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభానికి ముందు ప్రాంగణంలో యుటిఎఫ్ జెండాను ఎగురవేసి అమరవీరు లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, ఓబుల్‌రెడ్డి, నాగేశ్వరగౌడ్, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజు, గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, జిల్లా సహాధ్యక్షులు ఆరోగ్యమేరి, సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్, బి.హరిప్రసాద్, శ్రీనివాసులు, అన్ని మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రతో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, మహమ్మద్ జిలాన్, లక్ష్మి నారాయణ తెలిపారు. నవంబర్ 11న పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలోని మీర్ ఫజుల్ అలీఖాన్ సమావేశ భవనంలో యుటియఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉంటే ప్రభుత్వం 7వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. నోట్లను రద్దు చేసి పేద, మధ్య తరగతి ప్రజలను కష్టాల్లోకి నెట్టారని తెలిపారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.

రేషనలైజేషన్ పేరుతో గ్రామాల్లో పాఠశాలలను మూసేస్తున్నారని ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యా యులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

సిఐటియు పశ్చిమ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, తూర్పు జిల్లా కార్యదర్శి నాగరాజు, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రామశేషయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా సహాధ్యక్షులు మాణిక్యంశెట్టి, జిల్లా గౌరవాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యప్రకాష్, నాయకులు పి.వి.నరసింహులు, దస్తగిరి, వెంకటేశ్వర్లు, మనోహర్, మల్లిఖార్జున, వెంకట్రామిరెడ్డి, హనీఫ్ సాహెబ్, బాలరాజు, కె.ఎం.నాగరాజు, సతీష్‌కుమార్, ప్రతాప్, కృష్ణయ్య, విజయకుమార్ పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### 34% ఐ.ఆర్. వెంటనే మంజూరు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జులై నెల నుండి 34% ఐ.ఆర్.ను వెంటనే మంజూరు చేయాలని యుటియఫ్ జిల్లా కౌన్సిల్ డిమాండ్ చేసింది. యుటియఫ్ అనంతపురం జిల్లాశాఖ 44వ నూతన కౌన్సిల్ సమావేశం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యం.సుధాకర్ అధ్యక్షన జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, మహమ్మద్ జిలాన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టకపోవడం వల్ల విద్యాభివృద్ధి కుంటుపడుతున్నదని జిఓ నం.72,73ల ద్వారా అడ్‌హాక్ పద్ధతిలోనైనా వెంటనే పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య కార్యక్రమాల నివేదికను, కోశాధికారి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టగా అరవై శాఖల బాధ్యులు వాటిపై చర్చించి భవిష్యత్ ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఆ తర్వాత ఎన్నికల అధికారి రాష్ట్ర నాయకులు సురేష్‌కుమార్, ఎన్నికల పరిశీలకులుగా మహమ్మద్ జిలాన్‌ల ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం




యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు, పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కరించాలని, పండితులు, పిఇటి పోస్టుల ఉన్నతీకరణ ఉత్తర్వులు ఇచ్చి అన్ని కేడర్ల ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న డిఇఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ డిసెంబర్ 8,9 తేదీలలో విజయవాడలో జరిగే యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంనకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుప్పిలి కామేశ్వరరావు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు, బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, కోరాడ వైకుంఠరావు, గుంట కోదండరావు, పి.సూర్యప్రకాష్, జె. చినబాబు, ఎం.పైడిరాజు, బి.రవికుమార్, టి.వైకుంఠరావు, జి.శ్రీరంగనాయకులు, కె.కృష్ణారావు, బి.శారద, ఎల్.వి.చలం, జి.రాంబాబు, ఆర్.ఆర్.పట్నాయక్, రాష్ట్ర కౌన్సిలర్స్ పి.ధర్మారావు, బి.చిట్టిబాబు, ఎల్.శ్రీనివాసరావు చర్చలలో పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### "అవినీతి-కుంభకోణాలు"



కాకినాడ హోంలో కరప మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 28న "అవినీతి-కుంభకోణాలు" పై స్టడీ సర్కిల్ నిర్వహించారు. జిల్లా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కుంభకోణాల కేసులో మునిగి ఉన్నాయని తెలిపారు. గతంలో హర్షద్ మెహతా సెక్యూరిటీ కుంభకోణం, హవాలా, మనిలాండరింగ్, బోఫోర్స్, 2జి స్కాం, బొగ్గు, దాణా, ఇటీవల రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు కుంభకోణం, బ్యాంక్‌ల కుంభకోణం ద్వారా ప్రజల సొమ్మును రాజకీయ నాయకులు, బడా పారిశ్రామిక వేత్తలు దోచేస్తున్నారు అని ప్రసాదరావు తెలిపారు. పెద్ద నోట్ల రద్దు కూడా పెద్ద కుంభకోణం అని తెలిపారు. ప్రస్తుతం విషయాలు అన్నియు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, విద్యా వంతులు అవగాహన చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పశ్చిమగోదావరి జిల్లా

### 34% ఐ.ఆర్.ను ప్రకటించాలి



యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన భీమవరం యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ముఖ్య అతిథిగా హాజరైనారు. సాబ్జీ మాట్లాడుతూ 10వ పిఆర్‌సి పూర్తి అయ్యి దాదాపు ఆరునెలలు గడిచినా ఇప్పటికి 11వ పిఆర్‌సి కమీషన్ రిపోర్టు పూర్తి కాలేదని, 11వ పిఆర్‌సి కమీషన్ రిపోర్టుకు సమయం ఆలస్యం అవుతున్నందున 34% ఇంటీరియం రిలీఫ్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 8,9 తేదీలలో విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఓపెన్ సెషన్ కావున మొదటి రోజు అత్యధిక ఉపాధ్యాయులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. రెండవ రోజు కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర కౌన్సిలర్స్ హాజరవ్వాలన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణాలో తెలుగుదేశం ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని పేర్కొని ఆంధ్రప్రదేశ్‌లో రద్దుకు కమిటీ వేయడం కాలయాపనే అని కమిటీ వద్దు సిపిఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ మాట్లాడుతూ ఉపాధ్యాయులను తరగతి గదులలో స్వేచ్ఛగా బోధన చేసుకోనివ్వకుండా అనేక బోధనేతర పనులకు నియమించడం వలన ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఏ.కె.వి. రామభద్రం, కోశాధికారి జి.వి.సూరపరాజు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు సిహెచ్. జగన్‌మోహనరావు, పి.వి.నర్సింహరావు, జిల్లా కార్యదర్శులు బి.సుభాషిణి, పూరేటి శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.విష్ణుమూర్తి, ఎన్.సువర్ణరాజు, ఏ.విక్టర్, సిహెచ్.పట్టాభిరామయ్య, ఐ.వి.సత్యం, ఎస్.రత్నరాజు, ఎ.డి.గంగాధరరావు, టి.జె.జయకుమార్, పి.సీతా రామరాజు, అల్లాడి రాజు, రాష్ట్ర కౌన్సిలర్స్ ఆర్.రవికుమార్, ఎం.ఐ. విజయకుమార్, సుధారాణి, వి.వి.రమణ తదితరులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

### మండల కార్యవర్గ సమావేశం



భీమవరం రూరల్ మండల యుటిఫ్ కార్యవర్గ సమావేశం డిసెంబర్ 7న యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం భీమవరంనందు మండల శాఖ అధ్యక్షుడు గెడ్డం అబ్రహాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ప్రధానకార్యదర్శి బి. గోపిమూర్తి, జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య హాజరయ్యారు. జిల్లాప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ దుర్మార్గమైన సిపియస్ రద్దుకై అనేక పోరాటాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయుటకు కమిటి వేయడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది అనిఅన్నారు. ఇక్కడ పాలకవర్గంగా ఉన్న టిడిపి తెలంగాణలో సిపియస్ రద్దుచేస్తామని ప్రకటించింది. ఇక్కడ కూడా అదే విధానం అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి తరహాలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.

జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడుతూ సంవత్సర కాలంగా ఆగిపోయిన పదోన్నతులు తాత్కాలిక పద్ధతిలో ఇవ్వాలని, అర్హత కలిగిన 3వ కేటగిరీ ఉపాధ్యాయులు అందరికీ స్కూలు అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే 34% ఐ.ఆర్. ప్రకటించి అమలు చేయాలని కోరారు.

మండల ప్రధానకార్యదర్శి కె.శ్రీరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 8,9తేదీల్లో విజయవాడలో జరిగే యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్.ఎస్.ఎస్.సూర్యనారాయణ, జె.విజయలక్ష్మి, టి. భారతి, జె.ఎన్.వి.హనుమంతరావు, అక్కినపల్లి సురేష్ కుమార్, ఎన్.డి.వి.ప్రసాద్, బి.రాజకుమార్, జి. సూర్యసత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మండల కార్యవర్గ సమావేశం



**ఉండి** మండల యుటియఫ్ కార్యవర్గ సమావేశం డిసెంబర్6న కొత్తపేట పాఠశాలనందు మండల శాఖ అధ్యక్షుడు పి.సత్య నారాయణరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడుతూ సంవత్సరకాలంగా ఆగిపోయిన పదోన్నతులు తాత్కాలిక పద్ధతిలో ఇవ్వాలని, అర్హత కలిగిన 3వ కేటగిరి ఉపాధ్యాయులు అందరికీ స్కూలు అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని కోరారు. దుర్మార్గమైన సిపియస్ రద్దుకై అనేక పోరాటాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయుటకు కమిటి వేయడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది అనిఅన్నారు.

మండల ప్రధానకార్యదర్శి కె.వామనమూర్తి మాట్లాడుతూ ఈ నెల 8,9తేదీల్లో విజయవాడలో జరిగే యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎం.పాషా, పి.చంద్రశేఖర్ శాస్త్రి, కె.సత్యనారాయణ, వి.థామస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### హైస్కూళ్ళలోని ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి




స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల ప్రాంతీయ సమావేశం నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి మాచర్ల శాఖ అధ్యక్షుడు పల్లా రామారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని

చాలా హైస్కూళ్లలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సబ్జెక్టు టీచర్లు లేకుండా 100% ఉత్తీర్ణత ఎలా సాధిస్తారని, పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ త్వరగా అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పిఆర్‌సి కమిటీ నివేదిక వచ్చేవరకు ఆగకుండా మధ్యంతర భృతిని వెంటనే ప్రకటిస్తూ 2 విడతల డిఏ బకాయిల్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ, లేకుంటే ప్రభుత్వం వ్యతిరేక ఫలితాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.

కామన్ సర్వీస్‌రూల్స్ కోర్టు పరిధిలో ఉన్నందున అడ్‌హాక్ పద్ధతిలో నెలవారీ ప్రమోషన్లు ఇవ్వాలని, తద్వారా హైస్కూళ్లలో పోస్టులు భర్తీ అవుతాయనీ, తద్వారా డిఎస్‌సిలో ఎస్‌జిటి పోస్టులు కూడా పెరుగుతాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఐ.వి.నాగమణి, ఎం.సంపూర్ణబాయి, ఎ.మల్లిఖార్జునరావులను ఘనంగా సన్మానించారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.వి.ఎస్.నాగరాజు, ఎం. గోవిందు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు జెవిడి నాయక్, దుర్గి, వెల్దుర్తి అధ్యక్ష, కార్యదర్శులు ఎ.నాసర్‌రెడ్డి,ఎ.శ్రీను, వై.ఏడుకొండలు, కె.శ్రీను, కోటేశ్వరరావు, జెవికెఎస్ ప్రసాదు, వి.జె.ఫ్రాంక్లిన్, ఎస్‌కె నసీర్, టి.గోవిందరెడ్డి, వి.ఉదయలక్ష్మి, ఎస్.కె.ఆయేషా సుల్తానా, వై.శైలజ, ఎం.దివ్యజ్యోతి, ఉషారాణి, టి.ఈశ్వరయ్య, పోలా మల్లిఖార్జునరావు, సాగర్ బాబు, వి.వీరయ్య, రమేష్‌నాయుడు, కె.పోతురాజు, ఎస్.కె.రహమాన్, ఎస్.కె.సుభాని, ఆదినారాయణ, పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

### సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

యుటియఫ్ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశము డిసెంబర్ 1న ఒంగోలు యుటియఫ్ కార్యాలయంలో జిలా అధ్యక్షులు యస్.రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి మాట్లాడుతూ ఐ.ఆర్.ను వెంటనే ప్రకటించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు యస్.రవి మాట్లాడుతూ అడ్‌హాక్ సర్వీస్‌రూల్ రూపొందించి అన్ని కేడర్లకు ప్రమోషన్స్‌ను ప్రకటించాలని కోరారు. ఈసమావేశంలో డి.వీరాంజనేయులు, జె.కేశవరాజు, పి.రాజసులోచన, కె.లక్ష్మినారాయణ, పి.రమణారెడ్డి మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు, రాష్ట్రకౌన్సిలర్, ఆడిట్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

### సిపిఎస్ పై కమిటీ నియామకానికి నిరసనగా కార్యక్రమాలు

రాష్ట్రప్రభుత్వం సిపిఎస్‌పై కమిటీ నియామకం చేయడం జరిగింది. ఈ కమిటీ ద్వారా ఒరిగేదేమిలేదని కమిటీ కాలయాపన కోసమేనని, కమిటీ నియామకాన్ని రాష్ట్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లాలోని పలుచోట్ల నవంబర్ 29న ర్యాలీలు, కమిటీ నియామక ప్రతులను దగ్ధం చేయడం, నల్లబ్యాడ్జీలను ధరించడం వంటి నిరసనకార్యక్రమాలు జరిగాయి. ఒంగోలు, చీరాల, పర్చూరు, కందుకూరు, గిద్దలూరు, సి.యస్.పురం, కనిగిరి, పామూరు, యర్రగొండపాలెం, దర్శి తదితరప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. కమిటీతో కాలయాపనతప్ప ఫలితం ఉండదని కావున తక్షణమే కమిటీతో సంబంధం లేకుండా సిపిఎస్ రద్దుచేయాలని మార్కాపురంలో రాష్ట్రగ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు నారాలోకేష్ బాబుకు మెమొరాండం సమర్పించడం జరిగింది.

### ప్రాంతీయ మండలాల సమావేశాలు

జిల్లా ఆఫీసు బేరర్ల మరియు రాష్ట్రకౌన్సిలర్ల సమావేశం నిర్దేశించినట్లుగా నవంబర్ 29న ఒంగోలు యుటియఫ్ కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి యన్.వెంకటేశ్వర రావు అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యస్.రవి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేయాలని ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ సిపిఎస్ రద్దుచేయాలని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేశారు. ఈ సమావేశంలో జిల్లాగౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, జిల్లాకోశాధికారి కె.లక్ష్మినారాయణ మరియు ఒంగోలు ప్రాంతీయ మండలాల అధ్యక్షప్రధానకార్యదర్శులు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా ఆఫీసు బేరర్ల మరియు రాష్ట్రకౌన్సిలర్ల సమావేశం నిర్దేశించినట్లుగా ప్రాంతీయ మండలాల సమావేశాలు గిద్దలూరు, కంభం, యర్రగొండపాలెం, పొదిలి, దర్శి, అద్దంకి, మార్టూరు, కందుకూరు, టంగుటూరులలో జరిగాయి.

### కడప జిల్లా

### డిసెంబర్ 1న డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా



యుటియఫ్ జిల్లా కార్యాలయమందు నవంబర్ 29న ప్రాంతీయ మండలాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ డిసెంబర్ 1న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగే ఫ్యాప్టో ధర్నాకు యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. సదరు ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.విజయ కుమార్, జిల్లా ట్రెజరర్ క్రిష్ణారెడ్డి, నాయకులు తాజుద్దీన్, దావుద్దీన్, జి.వెంకట సుబ్బయ్య, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల పదోన్నతులు కల్పించాలి

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల సమావేశం నవంబర్ 26న నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ నిర్దిష్టమైన సర్వీస్‌రూల్స్ లేకపోవటం, న్యాయపరమైన చిక్కుల్లో సర్వీస్‌రూల్స్ ఉన్నందువలన పదోన్నతులు లేకపోవటంతో విద్యారంగం కుంటుపడిందన్నారు. వెంటనే పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండిట్, పిఇటి పోస్టుల ఉన్నతీకరణ ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అర్హతలు కలిగిన క్యాడర్-3 ఉపాధ్యాయులందరికీ అవకాశం కల్పించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలకు పండిట్ పోస్టులు ఇవ్వాలన్నారు.

సిపిఎస్ రద్దుకోసం కమిటీ వెయ్యటానికి సిద్ధపడటం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలు ఉధృత చేస్తామని హెచ్చరించారు.

రూ.398/-లతో పనిచేస్తున్న స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్.వి.సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్, కార్యదర్శులు వై.మస్తానయ్య, సి.వి.రమణ, ఎస్.రామంజనేయులు, వై.రవికుమార్, ఎస్.దావుద్దీన్, హెచ్.బాబు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### డోన్ మండల కార్యవర్గ సమావేశం




**డోన్ :** కర్నూల్ జిల్లా డోను మండలం కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ డోను మండలం మొదటి కార్యవర్గం మండల శాఖ అధ్యక్షులు ప్రసాద రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు మరియు యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు హాజరయ్యారు. నరసింహుడు మాట్లాడుతూ 11వ పి ఆర్.సీ.ని వెంటనే అమలు చేయాలని 34% ఐఆర్ వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రకటించాలని డిమాండు చేశారు. సి.పి యస్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ గా, ఫ్యాప్టో గా ఎన్ని ధర్నాలు పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించకుండా కమిటీలు వేసి చేతులు దులుపుకొని కాలయాపన చేస్తోందని విమర్శించారు. డోను మునిసిపాలిటీ పరిధిలో 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 14.5% హెచ్.ఆర్.ఎ అమలు చేయాలని డిమాండు చేశారు. రూ. 398/-వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూర్ చేయాలని డిమాండు చేశారు.

మండల ప్రధాన కార్యదర్శి బాబు, ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి, లతీఫ్, యుటియఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సహాధ్యక్షులు ఖలీల్, ఆర్థిక కార్యదర్శులు రమేష్, యుటియఫ్ ప్యాపిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘు నాయక్, నరసింహా రెడ్డి మరియు యుటియఫ్ డోను మరియు ప్యాపిలి మండలాల యుటియఫ్ కార్యకర్తలు 100మందికి పైగా పాల్గొన్నారు.

### మండల కార్యవర్గ సమావేశం




**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల మొదటి కార్యవర్గ సమావేశం రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. సురేష్ కుమార్, యుటియఫ్ సీనియర్ నాయకులు ఎన్. నరసింహుడు, బి.మాణిక్యం శెట్టి, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, శాంతి ప్రియ పాల్గొన్నారు.

కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ 11వ పి ఆర్ సీ ని వెంటనే అమలు చేయాలని ఐ ఆర్ 34% ఇవ్వాలని డిమాండు చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏమాత్రం పనికి రాని సి పి యస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. రాఫెల్ కుంభకోణం, స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థలు సీ.బి.ఐ లాంటి దర్యాప్తు సంస్థల విషయంలో కేంద్ర ప్రభుత్వ జోక్యం తగదని అన్నారు.

మరో అతిథిగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్. నరసింహుడు మాట్లాడుతూ విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండ గట్టారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని డిమాండు చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.

జిల్లా కార్యదర్శులుగా ఎన్నిక అయిన శాంతి ప్రియ మరియు అబ్దుల్ లతీఫ్ అభినందించారు.

కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు బొజ్జన్న,సహాధ్యక్షులు లక్ష్మి,యుటియఫ్ సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్,శేషయ్య,ఆంజనేయ ప్రసాద్,రాజ కుళ్లాయప్ప,చిన్న గిద్దయ్య,అంబేడ్కర్,సుధాకర్,యేసు రాజు,రాఘవేంద్ర,మహిళా ఉపాధ్యాయులు సృజన,మౌలాలీ బీ,ఖాజాబీ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**అర్హతగల ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి**



**ఎమ్మిగనూర్ :** కర్నూల్ జిల్లా ఎమ్మిగనూర్ పట్టణ కార్యవర్గ సమావేశం బి.నల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు జె. యల్లప్ప మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన పోస్టులలో అర్హత గల ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి వై. రామాంజనేయులు, ఆర్థిక కార్యదర్శి చిన్న యల్లప్ప, జిల్లా కౌన్సిలర్ ఖయ్యూం, విరూపాక్షి ఉపాధ్యక్షుడు పాపయ్య, కార్యదర్శులు బి. నాగరాజు, పి. పెద్ద ఖాజన్న, అయ్యస్వాములు, వన్నూరప్ప, అతిథిగా దావీదు తదితరులు పాల్గొన్నారు.

**పదోన్నతులు వెంటనే చేపట్టాలి**




**ప్యాపిలి :** పండిట్లు, పి.ఇ.టి పోస్టుల ఉన్నతీకరణ విషయంలో అడ్‌హాక్ రూల్సు అనుసరించి పదోన్నతులు వెంటనే చేపట్టాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్ మరియు శాంతి ప్రియ డిమాండు చేశారు.దీనికి సంబంధించి ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీన డి.ఇ.ఓ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ప్యాపిలి మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన యుటియఫ్ ప్యాపిలి మండల సర్వ సభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులైన వారికి అడ్‌హాక్ సర్వీసు రూల్స్ ప్రకారంగా ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని డిమాండు చేశారు.

కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే వాటిని మండల శాఖ దృష్టికి తీసుకురావాలని వాటిని సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్,ఆంజనేయ ప్రసాద్,రాజ కుళ్లాయప్ప,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్ర లీలమ్మ,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైమున్నిసా మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**

**సంజామల :** సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ పింఛను నిధికి కేంద్ర ప్రభుత్వం వాటాను 10% నుంచి 14%కి పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవటాన్ని యుటియఫ్ వ్యతిరేకిస్తోందన్నారు. దశాబ్దకాలంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరాటం చేస్తుంటే రద్దు చేయకుండా వాటాను పెంచటం సమంజసం కాదన్నారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ తీర్మానం పంపితే కేంద్రం స్పందించకపోవటాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర్లు, ఖలీల్, ప్రసాద్, విజయ్, కిరణ్, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

**సిపిఎస్‌ను బేషరతుగా రద్దు చేయాలి**




కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్)ను బేషరతుగా రద్దు చేయాలని కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరియైనది కాదని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ పెన్షన్ ఉద్యోగుల హక్కు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ షరతులకు తలొగ్గిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని 2004 నుండి అమలు చేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు 14 సం॥లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ

ఉద్యోగుల సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యమిస్తున్నా ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని రాష్ట్రంలో వై.ఎస్.ఆర్.సి.పి., జనసేన, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ తదితరులు సిపిఎస్ రద్దు చేస్తాయని ప్రకటించాయి. అధికార పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులను జులై 2018 నుండి పెరిగిన ధరలకనుగుణంగా ఐ.ఆర్. 34% వెంటనే ఇవ్వాలని, పాఠశాల విద్యారంగంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు నష్టపోయి విద్యారంగం అభివృద్ధి కుంటుపడుతున్నదని కావున 72,73,74 ఉత్తర్వుల మేరకు అన్ని కేడర్ల, క్యాటగిరీల ఉపాధ్యాయులను అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్‌లో వెంటనే పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రూ.398/–లో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, బకాయిపడ్డ రెండు విడతల డి.ఏ.లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషనలైజేషన్ పేరుతో సర్‌ప్లస్ పోస్టులను రద్దు చేస్తున్న ప్రభుత్వం అవసరమైన సబ్జెక్ట్ పోస్టులను వెంటనే మంజూరు చేయాలన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 23వేల పోస్టులు అవసరం కాగా కేవలం 7వేల పోస్టులను మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసి ప్రభుత్వమే ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరుస్తుందని విమర్శించారు.

ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవిందరాజులు, ఉషారాణి, కోశాధికారి జయచంద్రారెడ్డి, కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, చంద్రశేఖర్ నాయుడు, రామప్పచౌదరి, అనిల్‌కుమార్, ఓబులేసు, అశ్వత్తప్ప, మాలింగప్ప, దేవేంద్రమ్మ, సరళ, శ్రీరాములు, నరసింహప్ప, సాయినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ టెస్ట్ పేపర్లు విద్యాశాఖాధికారిచే విడుదల



యుటియఫ్ అకడమిక్ సెల్‌చే సిసిఇ పద్ధతిలో 10వ తరగతి విద్యార్థుల కోసం తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్స్‌ను జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధనా చార్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ యుటియఫ్ హక్కుల కోసం పోరాటాలతో పాటు అకడమిక్ విషయాల పట్ల కూడా దృష్టి సారిస్తూ సామాజిక స్పృహతో పనిచేస్తున్నదని ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ గత 35 సం॥లుగా విద్యా విషయక మరియు విద్యార్థి సామర్థ్యాలను మెరుగుపరచేటటువంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్ విద్యార్థులకు, బహుళ ప్రయోజనకారి అని "డి" గ్రేడ్ విద్యార్థులకు ఉత్తీర్ణులు కావడానికి మరియు "ఏ & బి" గ్రేడ్ విద్యార్థులు మరిన్ని మార్కులు స్కోరు చేయడానికి ఈ పుస్తకము చాలా ఉపయోగకరమని తెలియజేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, గౌరవాధ్యక్షులు యం. సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు, జయచంద్రారెడ్డిలు మాట్లాడుతూ యుటియఫ్ లాభాపేక్ష లేకుండా పేద బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కోసమై అతి తక్కువ ధరలో ఈ పుస్తకాన్ని తీసుకొని రావడము జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.సి.గోవింద్ నాయక్ జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీల, సహాధ్యక్షురాలు సరళ, ఆడిట్ కన్వీనర్ కోటేశ్వరప్ప అనిల్‌కుమార్, నాయకులు హెన్రీ, దేవేంద్రమ్మ, ఓబులేసు, వెంకట్రాముడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలు చిన్నారి అంజలికి యుటియఫ్ శ్రీకాళహస్తి డివిజన్ చేయూత



శ్రీకాళహస్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓబులాయపల్లిలో 8వ తరగతి చదువుతున్న చిన్నారి డి.అంజలి దురదృష్టవశాత్తు ల్యుకేమియా బారిన పడి వైద్యం చేయించుకునే స్తోమత కూడాలేని స్థితిలో ఉన్నందున యుటియఫ్ సామాజిక స్పృహతో అత్యధికంగా కె.వి.బి.పురం మండల వారు రూ. 13000/– మరియు తొట్టంబేడు మండలం వారు రూ. 2500 వెరసి రూ. 15500/–ల చెక్కును శ్రీకాళహస్తి డివిజన్ తరపున సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బాలయ్యకు డివిజన్ కన్వీనర్ సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శి మధు, రాష్ట్ర కౌన్సిలర్ జ్ఞాన ప్రసూన, కాలంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య నాయుడు, కె.వి.బి.పురం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకటకృష్ణ, నిరంజన్‌కుమార్, విజయశ్రీ, హరిబాబు, మార్కొండేయులు, విజయకుమార్, ఓబులాయపల్లి ఉపాధ్యాయులు శివకుమార్ తదితరులు కలిసి ఇచ్చారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కటిక పేద కుటుంబంలో పుట్టిన ఇలాంటి విద్యార్థులను ప్రభుత్వాలు కూడా ఎలాంటి షరతులు లేకుండా పూర్తి వైద్యపు ఖర్చులు భరించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చిన్నారి అంజలి త్వరితగతిన కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగివచ్చి తన చదువును కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# నిరసనలు - ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

### అవినీతి విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి



**వంగర :** వంగర మండలశాఖాధికారిపై అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చార్జి మెమో ఇచ్చి చర్యలు చేపట్టక పోవడాన్ని నిరసిస్తూ యుటియఫ్ ధర్నాను మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద నిర్వహించడమైనది.

ఆయనపై వెంటనే చర్యలు చేపట్టాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను అక్రమ డెప్యుటేషన్లు వేయడం, ప్రతి పనికి ఒక రేటు పెట్టడం, ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కాలం డబ్బులు చెల్లించకపోవడం, నిబంధనకు విరుద్ధంగా సంతకవిటిలో ముగ్గురు ఉపాధ్యాయులను అదనంగా 10 సంపాదిత సెలవులను నమోదు చేయడం, మధ్యాహ్న భోజన పథక నిర్మాహకుల శిక్షణా గౌరవభృతిని కైంకర్యం చేయడం, వంట ఏజెన్సీ పథక నిర్వాహకుల గౌరవభృతిని అదనంగా చెల్లించడం, వంగర ఎంఆర్‌సి విధులను కైంకర్యం చేయడం తదితర అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

వంగర జెడ్‌పిటిసి సభ్యులు బొత్సవాయి యుటియఫ్ ధర్నాకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఎంపిడిఓ బి.రాజు ధర్నా శిబిరం వద్ద మాట్లాడుతూ విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులతో కలిసి పనిచేస్తానని ధర్నా శిబిరానికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు వై. ఉమాశంకర్ జి.శ్రీరంగనాయకులు, గార రాంబాబు, ఎం.పైడిరాజు, పక్కివాసు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మారెళ్ళ కృష్ణమూర్తి జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జె.నీలయ్య, వంగర మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రమణ, పి.సుధాకర్, పల్ల మురళి, రాజాం మండల అధ్యక్షులు కె.బాలమురళికృష్ణ, పాలకొండ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎన్.శివాజి, కె.కాంతారావు, జి.సిగడం, అధ్యక్ష, కార్యదర్శులు బి.గౌరీశ్వరరావు, టార్జన్‌బాబు, రేగిడి అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వైకుంఠరావు, మురపాక గణేష్, రాజాం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.చంద్రశేఖరనాయుడు, పి.మురళి, వి.శ్రీనివాసరావు, బి.కామేశ్వరరావు, వి.శ్రీధర్‌కుమార్, బి.రామి నాయుడు, బి.రవికుమార్, జి.సింహాచలం, యు.శ్రీనివాసరావు, వి.సత్యం నాయుడు, వై.యేసోబు, ఎస్.అప్పలనాయుడు, దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఐటిడిఏ కార్యాలయం వద్ద నిరాహారదీక్షలు



**సీతంపేట :** యుటియఫ్ ఐటిడిఏ శాఖ, సీతంపేట ప్రాజెక్టు ఆఫీసరు కార్యాలయం ముందు బిడ్డిక జయప్రకాష్ అధ్యక్షతన నిరాహారదీక్షలు డిసెంబర్ 12న నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు నిరాహారదీక్షలు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఓ 132ను రద్దుచేసి ప్రధానోపాధ్యాయులకు అధికారాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు మాట్లాడుతూ 132వ జిఓ ప్రకారం మళ్లీ పాత విధానంలోకి వెళ్ళిపోయే ప్రమాదమున్నదని ఇటువంటి దుర్మార్గమైన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు ప్రకాశరావు మాట్లాడుతూ పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కాదని ఈ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మల్లి ప్రధానోపాధ్యాయులు పాలక నారాయుడు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల యొక్క అధికారాలను పునరుద్ధరించేవరకూ జీతాలు తీసుకొనే ఆలోచన లేదని అందరూ ఉద్యమాలలో పాల్గొనాలని, జిల్లా కార్యదర్శి కృష్ణారావు, జిల్లా కౌన్సిలర్ పి.పద్మశ్రీ, సార్తి మహేశ్వరరావు, బర్రి పురుషోత్తం, ఆశ్రమ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరైనారు. టిడబ్ల్యుటియు నాయకులు కె.సుబ్బారావు, హెచ్.శ్రావని, బి.ఉమ, హెచ్.కస్తూరి, ఎస్‌టియు నాయకులు పి.పురుషోతం, హెచ్.సుందరరావు, ఎం.శ్రీనివాసరావు, హెచ్.ఆనందరావు తదితరులు హాజరైనారు.

**విజయనగరం జిల్లా**

### జిఓ 132ను తక్షణమే రద్దు చేయాలి

గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల డిడిఓ అధికారాలను రద్దుచేస్తూ ప్రభుత్వం ఇచ్చిన 132 జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 6న ఉపాధ్యాయులు భారీ ప్రదర్శన, ధర్నా కార్యక్రమాన్ని ఐటిడిఏ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఎంతోకాలం పోరాటం చేసి సాధించుకున్న జిఓని రద్దు చేయడం దుర్మార్గమని, జిఓ 132 వలన ఉపాధ్యాయుల జీతాల సమస్య తీవ్రమవుతుందని అన్ని రకాల బిల్లులకు ఆటంకంగా మారుతుందని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ దుర్మార్గమైన జిఓలపై గతంలో పోరాటాలు చేసి సాధించామని యుటియఫ్ పోరాట ఫలితంగా జిఓ 40ని అమలు చేయించుకున్నామని, ఐటిడిఏలో 900మంది టీచర్ల సమస్యగా 132 జిఓ వుందని, రద్దు చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.

గిరిజన విద్య బలోపేతం కావాలంటే గిరిజన సంక్షేమ

పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు పి.మధుసూధన రావు, వై.స్వామినాయుడు, ప్రసాదరావు, శ్రీనాధ్, రాష్ట్ర కౌన్సిలర్ టి.రమేష్, రాజామణిలతోపాటు మండలాల నాయకత్వం 300మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకూ ర్యాలీ జరిగింది.

### వంటవార్పు నిరసన కార్యక్రమం రెండవ దశ పోరాటం



డిసెంబర్ 10న రాత్రి జిఓ 132ను రద్దు చేయాలని, ఐటిడిఏ పార్వతీపురం కార్యాలయం ఆవరణలో యుటియఫ్ నాయకులు వంటవార్పు కార్యక్రమాన్ని జరిపారు. వందలమంది ఉపాధ్యాయులు అక్కడే భోజనాలు చేసి రాత్రి బస చేశారు. జిఓకు వ్యతిరేకంగా, తక్షణమే జీతాలు చెల్లించాలని నినాదాలు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శ్రీరామమూర్తి, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు అప్పన్నదొరలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్, జిల్లా కార్యదర్శులు బి.విజయ్‌కుమార్, కె.భాస్కర రావు, రాష్ట్ర కార్యదర్శి టి.రమేష్, 5 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### ఐటిడిఏ పాడేరు వద్ద ధర్నా




గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల డిడిఓ అధికారాలను ఏటిడబ్ల్యులకు బదలాయిస్తూ, జారీ చేసిన జిఓ 132ను తక్షణమే రద్దుచేసి, గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గతంలో వలే డిడిఓ అధికారాలను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ, ఐటిడిఏ పాడేరు వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడమైనది. దీనికి విశాఖ ఏజెన్సీ 11 మండలాల నుండి ఉపాధ్యాయులు హాజరు అయ్యారు. ఈ ధర్నాకు రాష్ట్ర కార్యదర్శి డి.రాము, విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. జాకిర్‌అలి, ప్రధానకార్యదర్శి చిన్నబ్బాయి, ఉపాధ్యక్షులు రాంబాబు, శ్రీలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ నాగమణి, జిల్లా కార్యదర్శులు నీలకంఠం, రఘునాధ్, జగదీష్ మరియు ఏజెన్సీ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### డిఎస్‌సి పోస్టులు పెంచాలని యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన




**భీమవరం :** డిఎస్‌సి, ఎస్ఐ, పోలీస్ ఖాళీలను అన్నిటిని భర్తీ చేయాలని జిల్లా కమిటీ పిలుపుమేరకు భీమవరం డివిజన్ యుటియఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 25న భీమవరం పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనకు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి హాజరైనారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా వుండగా కేవలం ఆరువేలు ఖాళీలతో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమన్నారు. వేలకువేలు ఖర్చుపెట్టి డిఇడి, బిఇడిలు పూర్తిచేసి నోటిఫికేషన్ వస్తుందని కోచింగ్‌లు తీసుకుంటే ఇంత తక్కువ సంఖ్యలతో నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగ ఉపాధ్యాయులలో నిరుత్సాహాన్ని కలిగించిందని వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్‌లోని పోస్టుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

డివైఎఫ్ఐ నాయకులు ఏ.అరుణ్ మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ నియమకాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఐ. విజయ్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరావు, భీమవరం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.అబ్రహం, కె.రామకృష్ణ ప్రసాద్, పాలకొడేరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ఎస్.విజయరామరాజు, జి.సుధాకర్, భీమవరం పట్టణ అధ్యక్షులు ప్రసాదరాజు, ఆకివీడు, కాళ్ళ అధ్యక్షులు కె.యోహాన్, కె.రవిచంద్ర కుమార్, ఉపాధ్యాయులు ఆర్.ఆర్. శర్మ, టి.ఎన్.వి. హనుమంతరావు, వామనమూర్తి, సత్యనారాయణ, సురేష్‌కుమార్, గణపతిరావు తదితరులు మరియు డిఎస్‌సి అభ్యర్థులు 50మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### డిఎస్‌సి పోస్టుల సంఖ్య, వయోపరిమితి పెంచాలి



డిఎస్‌సిలో పోస్టుల సంఖ్య, వయోపరిమితి పెంపును డిమాండ్ చేస్తూ నవంబర్ 19వ తేదీన పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావుతోపాటు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు ఒక రోజు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ రాము సూర్యారావు దీక్షాపరులకు పూలమాలవేసి శిబిరాన్ని ప్రారంభించారు. రాము సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ళ నుండి నిరుద్యోగులను మోసం చేస్తున్నదని, రాష్ట్రంలో టిడిపి పాలనలో ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షలను ఒక నెలవాయిదావేసి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌తో వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డెక్కారని, రాష్ట్ర వ్యాప్తంగా 23వేల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 7వేలపోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే 23వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు నిరుద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరతతో విద్యారంగం కునారిల్లుతోందని, వెంటనే డిఎస్‌సి 23వేలపోస్టులు పెంచుతూ ప్రకటించాలన్నారు. యుటియఫ్ సంపూర్ణ మద్దతు ప్రటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి యం.హనుమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### కమిటీలు వద్దు సిపిఎస్ రద్దు ప్రకటించాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నవంబర్ 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిఓ ప్రతులను యుటియఫ్ దగ్ధం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ 2004నుంచి సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు, ముట్టడులు, జాతాలు నిర్వహించినప్పటికి సిపిఎస్ రద్దుకోసం కమిటీ వేసి చేతులు దులుపుకోవడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ స్వయంగా సిపిఎస్ ఉద్యోగులు చేస్తున్న పోరాటంలో భాగస్వాములై సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తామంటూ చెప్పిన మరుసటి రోజే సిపిఎస్ రద్దుచేస్తూ ఉత్తర్వులివ్వడం హర్షనీయమన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నింటిని కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.జాబీర్, ఎస్.వి.సుబ్బరాజు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ టి. మురళి, జిల్లా కార్యదర్శి పి.మహేష్‌బాబు, నాయకులు వీరనారాయణ, లక్ష్మీనారాయణ, బాబు, వెంకట సుబ్బయ్య, ఓబులేసు, దావుద్దీన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సిపిఎస్ రద్దుకై కమిటీ నియామకాన్ని వ్యతిరేకిస్తూ నిరసన



అనంతపురం జిల్లాలో ఆంగ్ల మాధ్యమాన్ని బోధించు ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రమునందు నవంబర్ 29న సిపిఎస్ రద్దుకై కమిటీ నియామకాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమము చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై 2004 సం॥ నుంచి అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు పెదచెవిన పెట్టి ఒక కమిటీని వేసి చేతులు దులుపుకొంటే వదిలేది లేదని సిపిఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలని లేని పక్షాన అన్ని ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు జచంద్రారెడ్డి శిక్షణా కేంద్రములోని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయ స్థానము సుప్రీంకోర్టు పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని తెలిపినా ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయకపోవటము దుర్మార్గమైన చర్య అని అన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సిపిఎస్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వము కూడా సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షాన ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠము చెబుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా సహాధ్యక్షులు సరళ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ మరోసారి పోరాటానికి సిద్ధపడి, సిపిఎస్ అంతం చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కార్యదర్శి నాయుడు, కూడేరు ప్రధానకార్యదర్శి చంద్రమోహన్, అనంతపురం రూరల్ ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో ధర్నాలు - నిరసనలు

## విజయనగరం జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కంచాలని ధర్నా

డిసెంబర్ 1న ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. జిల్లా చైర్మన్ కె.శేషగిరి, సెక్రటరీ జనరల్ డి.ఈశ్వరరావు మాట్లాడుతూ సర్వీసురూల్సుపై తాత్సారం జరుగుతున్న నేపథ్యంలో అడ్‌హాక్ సర్వీస్‌రూల్సు రూపొందించి అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధర్నానుద్దేశించి యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ వర్చువల్, డిజిటల్ పేరుతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్న రాష్ట్ర విద్యాశాఖ సబ్జెక్టు టీచర్ల కొరతతో పాఠశాలలు ఇబ్బందులు పడుతుంటే ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. డిఎస్‌సిలో పోస్టులను తగ్గించి విద్యకు న్యాయం చేయలేదని, 73,74 జిఓల ప్రాప్తికి ఇప్పటికైనా అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్‌ను రూపొందించి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫ్యాప్టో నాయకులు జె.సి.రాజు, బుకారిబాబు, అప్పారావు, రాము, శ్రీనివాస్, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్యాప్టో నాయకత్వం జిల్లా డిఇఓకి వినతిపత్రం అందజేశారు.

## విశాఖపట్నం జిల్లా

### ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిఓ 2052పై నిరసన



విశాఖ జిల్లాలో ఫ్యాప్టో పిలుపు మేరకు సిపిఎస్ కమిటీపై ఉపాధ్యాయులు గోపాలపట్నం, అనకాపల్లి, మాడుగుల తదితర ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.డి.జాకిర్‌అలీ, ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జగదీష్, శ్రీకాంత్ మరియు పెదగంట్యాడ, గాజువాక, చిన గాదిలి, మాడుగుల, అనకాపల్లి తదితర మండలాల యుటియఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### సిపిఎస్‌పై కమిటీ వద్దు - సిపిఎస్ రద్దే ముద్దు

**భీమవరం :** ఫ్యాప్టో పిలుపు మేరకు నవంబర్ 29 భీమవరంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన జరిగింది. ఈ ర్యాలీకి నాయకత్వం వహించిన యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య మాట్లాడుతూ దుర్మార్గమైన సిపిఎస్ రద్దుకై అనేక పోరాటాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయుటకు కమిటీ వేయడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇక్కడ పాలక వర్గంగా ఉన్న టిడిపి తెలంగాణలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించింది. ఇక్కడ కూడా అదే విధానం అనుసరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిపిఎస్‌పై సమీక్షించుటకు, రద్దుకు సాధ్యాసాధ్యాలపై కాలయాపన కోసం కమిటీ కాకుండా ఢిల్లీ ముఖ్యమంత్రి తరహాలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.సీతారామ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఐ.విజయకుమార్, యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ పి.శ్రీనివాసరావు, ఫ్యాప్టో నాయకులు జి.ప్రకాశం, బి.వెంకటేశ్వర్లు, వై.బాలస్వామి, వి.బ్రహ్మానందం మరియు మండల నాయకులు జి.అబ్రహం, కె.శ్రీరామకృష్ణ ప్రసాద్, సిహెచ్.కుమార బాబ్జీ, జి.సుధాకర్, టి.సురేష్, రవిచంద్రకుమార్, ఎం.ప్రసాదరాజు, జె.విజయలక్ష్మి, టి.భారతి, కె.వామనమూర్తి, ఐ.శ్రీనివాస్ మరియు మల్లుల శ్రీనివాస్, పి.వి.ఆర్.ఎస్.ఎస్. సూర్యనారాయణ, అక్కినపల్లి సురేష్‌కుమార్, కె.త్రిమూర్తులు, సుబ్బారావు, టి.నాగేశ్వరరావు, బి.రాజకుమార్, జి.సూర్యనారాయణ, ఎస్.ఎస్.మధుసూదనరావు, జి.వి.మురళీధర్, ఆర్.రాజేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

### తాత్కాలిక పద్ధతిలో ప్రమోషన్‌లు ఇవ్వాలి

సంవత్సరకాలంగా ఆగిపోయిన ప్రమోషన్‌లు తాత్కాలిక పద్ధతిలో వెంటనే ఇవ్వాలని, అర్హత కలిగిన మూడోవ కేటగిరీ ఉపాధ్యాయులు అందరికీ స్కూలు అసిస్టెంట్ ప్రమోషన్ ఇవ్వాలని యూపి పాఠశాలల్లో మరియు అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో స్కూలు అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని మొదలగు సమస్యలపై రాష్ట్ర ఫ్యాప్టో అన్ని జిల్లాల్లో డిఈవో కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని పిలుపులో భాగంగా డిసెంబర్ 1న ఏలూరు డిఈవో కార్యాలయం వద్ద జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు హాజరై మద్దతు తెలియజేశారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ధర్నాను ప్రారంభించి మాట్లాడుతూ జీవో 72,73,74లుకు అనుగుణంగా

అడహక్ రూల్స్ తయారు చేసి నిలిచిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.వో, డి.వై.ఈ.వో, జె.ఎల్ ప్రమోషన్స్ ఏర్పడిన ఆటంకం తొలగించి తగిన ఉత్తర్వులు తయారు చేసి ప్రమోషన్ ఇవ్వాలని, ప్రతి నియోజక వర్గానికి ఒక డివైఈవో పోస్టును మంజూరు చేయాలని, డివైఈవో ఎఫ్ఏసిలుగా ఉన్న ఎ.డి.ల స్థానంలో సీనియర్ హెచ్.ఎం/ఎం.ఈ.వోలను డివైఈవోలుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి, సెక్రటరీ జనరల్ బి.ఏ.సాల్మన్‌రాజు, కో–చైర్మన్ కె.నరహరి, కార్యవర్గ సభ్యులు పి.ఎన్.వి.ప్రసాద్, నారాయణ, ఎన్.శ్రీనివాసరావు, ఎం.బి.టి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, ఝాన్సీ విజయలక్ష్మి, బి.సుభాషిణి మొదలగువారు మాట్లాడారు.

**గుంటూరు జిల్లా**

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఫ్యాప్టో నిరసన ప్రదర్శన



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఆ రకంగా నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేసే విధంగా 'అధ్యయనం' పేరుతో కమిటీని వేయడం సరికాదని ఫ్యాప్టో గుంటూరు జిల్లా చైర్మన్, సెక్రటరీ జనరల్ యం.హనుమంతరావు, వి.వి.శ్రీనివాసరావు అన్నారు. అధ్యయన కమిటీ వేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ సిపిఎస్ రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా నిర్ణయం తీసుకొని సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందిపోయి కాలయాపన చేయడానికి, ఇంకా మోసకారితనాన్ని కొనసాగించే విధంగా కమిటీలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

ఈ కాలయాపన కమిటీని వెంటనే రద్దుచేసి, సిపిఎస్‌ను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జిల్లా అధ్యక్షులు కె.నాగ మల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, ఫ్యాప్టో సంఘాల నాయకులు కె.బసవలింగా రావు, విజయానంద్, నరసింహారావు, రామచంద్రయ్య, సిపిఎస్ సంఘ నాయకులు తిరుమలరెడ్డి, ఎన్.వి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అప్‌గ్రేడెడ్ పోస్టుల్లో అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రభుత్వం అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ రూపొందించి అన్ని కేడర్లకు తక్షణం ప్రమోషన్లు ఇవ్వాలని, అప్‌గ్రేడెడ్ పోస్టుల్లో ఎస్‌జిటిలతో సహా అర్హులైన వారందరినీ ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన ధర్నా పిలుపులో భాగంగా డిసెంబర్ 1వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. జిల్లా ఫ్యాప్టో చైర్మన్ యం.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్వీస్‌రూల్స్ లేకపోవడంతో వేలాదిమంది ఉపాధ్యాయులు ప్రమోషన్లు లేకుండానే రిటైరవుతున్నా రన్నారు. యూపి పాఠశాలలు, అప్‌గ్రేడెడ్ ఉన్నత పాఠశాలల్లో అప్‌గ్రేడ్ పోస్టులకు అర్హులైన ఎస్‌జిటిలకు కూడా ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మధ్య చిచ్చుపెట్టి, అనైక్యతను సృష్టించి ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు ఏవీ పరిష్కారం చేయకుండా పబ్బం గడుపుకునే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీన్ని ఉపాధ్యాయులందరూ అర్థం చేసుకొని ఐక్య పోరాటాలు కొనసాగించడం ద్వారానే విద్యారంగాన్ని కాపాడుకోగలమని అన్నారు. 72,73,74 జిఓల ప్రకారం అర్హులైన వారందరికి అప్‌గ్రేడ్ పోస్టుల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫ్యాప్టో కోశాధికారి జి.శౌరిరాయలు మాట్లాడుతూ నెలవారి ప్రమోషన్లు ఇవ్వాలని, నియోజకవర్గానికి డిప్యూటి విద్యాశాఖాధికారి పోస్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు, నాయకులు వై.నేతాంజనేయ ప్రసాద్, ఎం.సుబ్బారావు, వీరాంజనేయులు, ఫ్యాప్టో కో–చైర్మన్లు కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కె.నాగమల్లేశ్వరరావు, ఎస్.రామచంద్రయ్య, కె.నరసింహారావు, ఎస్.డి.చాంద్‌బాషా, ఎం.డి.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ కమిటీ నియామక ఉత్తర్వులు దహనం ఫ్యాప్టో

**మంగళగిరి :** సిపిఎస్ రద్దు చేయాలని సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడంపై ఫ్యాప్టో మంగళగిరి డివిజన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 29న స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం జారీ చేసిన కమిటీ నియామక ఉత్తర్వులను దహనం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ మరియు యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కమిటీలు కాలయాపనకే గానీ సమస్య పరిష్కారానికి పనికిరాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే అసెంబ్లీలో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేసి ఆ తర్వాత విధి విధానాలపై కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు కె.వీరాంజనేయులు, యుటియఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు టి.ఆంజనేయులు, మంగళగిరి మండల/పట్టణ, తాడేపల్లి, తుళ్ళూరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### అప్‌గ్రేడేషన్ పోస్టులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి

అప్‌గ్రేడేషన్ పోస్టులు అర్హులైన వారందరికీ ఇవ్వాలని కోరుతూ డి.ఇ.ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈధర్నాకు అధ్యక్షులుగా ఫ్యాప్టో ప్రకాశంజిల్లా చైర్మన్ పి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర యు.టి.యఫ్ బాధ్యులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు, హిందీ, ఫిజికల్ డైరక్టర్‌ల పోస్టులను మూడవ కేటగిరిలో ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరికి కేటగిరి 2 పోస్టులకు అర్హులుగా ప్రకటించాలని, జి.వో.నెం. 72,73,74 ఆధారంగా అడ్‌హాక్ రూల్స్‌ను రూపొం దించి. అన్ని కేటగిరీలకు పదోన్నతులు కల్పించాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో 700మంది ఉపాధ్యాయుల్లో యు.టి.యఫ్ కార్యకర్తలు 500మంది యు.టి.యఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.రవి, ఓ.వి.వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### పదోన్నతుల కోసం డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా



ఫ్యాప్టో పిలుపుమేరకు జిల్లా డిఇఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నా సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పదోన్నతులు లేకపోవడం వల్ల జిల్లాలో 200పై సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడిందని, టీచర్లు లేక విద్యార్థులు నష్ట పోతున్నారని, పని సర్దుబాటు పేరుతో జరిగే డెప్యుటేషన్స్ వల్ల ఇటు ప్రాథమిక, ప్రాథమికోన్నత అటు ఉన్నత పాఠశాలల విద్యా వ్యవస్థ గందరగోళంగా మారిందని, ప్రమోషన్లు లేకనే అర్హత కలిగిన ఉపా ధ్యాయులు ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 73,74 జిఓల ప్రకారం అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ రూపొందించి అన్ని క్యాడర్లకు ఒకేసారి పదోన్నతులు చేపట్టాలని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక డిప్యూటి ఇఓ పోస్టును అసిస్టెంట్ ఎంఇఓ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని, సంఘాల మధ్య తగాదాలు సృష్టించి, ప్రమోషన్స్ లేకనే కాలం వెల్లబుచ్చాలని చూస్తుందని, రాష్ట్రాన్ని నాలెడ్జిహబ్‌గా మార్చుతానన్న పాలకులు డిఎస్‌సిలో కోతలేమిటని, టీచర్లు లేకుండా, చదువులు లేకుండా నాలెడ్జ్ హబ్‌గా ఎలా మారుతుందని ప్రశ్నించారు.

డిఇఓ ధర్నా శిబిరాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాప్టో పక్షాన డిఇఓకి మెమోరాండం సమర్పించడం జరిగింది.

ఈ ధర్నాలో 250మందికిపైగా పాల్గొనగా యుటియఫ్ నుండి 200మందికిపైగా పాల్గొన్నారు. ఫ్యాప్టోలోని సంఘ నాయకులతోపాటు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, కోశాధికారి వి.వి. శేషులు, జిల్లా కార్యదర్శులు ఎం.కుమారస్వామి, ఇ.వేణుగోపాల్, బి.వెంకటేశ్వర్లు, ఎం.రామ్మూర్తిరాజు, ఎస్.కె.బాబు, ఎస్.కె.నూమా యిష్, కె.నాగిరెడ్డి, ఇ.తిరుపతయ్య, పి.మాధవ, జి.సుధీర్, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ధర్నా




**గోనెదండ్ల :** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా కౌన్సిలర్లు రంగన్న నాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిక్రియా, నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ గౌరవాధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ రూపొందించకుండా నెలవారీ ప్రమోషన్ల జిఓలు 72,73,74 అమలు చేయకుండా, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంతిరాజు, పాల్, నజీర్, అక్బర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూర్ :** రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిపిఎస్ అధ్యయన కమిటీని రద్దుచేసి అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేసి సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం ప్రకటన చేయాలని ఫ్యాప్టో తాలూకా కన్వీనర్ కె.కృష్ణ, కో-కన్వీనర్‌లు జె.యల్లప్ప, బసవరాజు, పాపన్న డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘ సమైక్య ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. సిపిఎస్ విధానంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి విడనాడకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. యుటియఫ్ నాయకులు రాఘవేంద్ర, నాగమణి, రామాంజనేయులు, తిమ్మరాజు, అశోక్‌కుమార్, నాగేశ్వర్‌రావు, డిటిఎఫ్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ రూపొందించి అన్ని కేడర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి




అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయము ఎదుట డిసెంబర్ 1న ఫ్యాప్టో పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో దాదాపుగా 500మందిపైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందులో 200మందిపైగా యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఫ్యాప్టో పోరాట ఫలితంగా అప్‌గ్రేడేషన్ సాధించుకున్నామని, కోర్టు అనుమతితో అడ్‌హాక్ రూల్స్ రూపొందించి వెంటనే అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్స్ లేక అనేకమంది పదవీ విరమణ చేస్తున్నారని, వెంటనే పదోన్నతులు చేపట్టాలన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ కొంతమంది సంఘ నాయకులు ఉపాధ్యాయుల మధ్య చిచ్చుపెట్టి ఉద్యమాలను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని, దాన్ని తిప్పి కొట్టాలన్నారు. అలాగే ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య త్వరగా పరిష్కరించేటట్లు ప్రభుత్వం చొరవ చూపాలని, 500దాటిన ఉన్నత పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా మార్చి పదోన్నతులు ఇవ్వాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, కోశాధికారి సాయినాథ్‌బాబు మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. సీనియర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం డిఇఓ ధర్నా శిబిరానికి విచ్చేసి ముఖ్యకార్యదర్శి ఈ లేఖను పంపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరయ్య, అశ్వత్థప్ప, రామప్పచౌదరి, నాగేంద్ర, ప్రమీళ, మోహన్‌బాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ కోటేశ్వరప్ప, ఓబులేసు, దేవేంద్రమ్మ, అర్జున్‌ల ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

## పి.వెంకటేశ్వరరావు వర్ధంతి సభ



**మైలవరం :** నవంబర్ 27న జిల్లా కార్యదర్శి కె.గంగరాజు అధ్యక్షతన మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరైనారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పి.వెంకటేశ్వరరావు సంఘానికి చేసిన సేవలను గుర్తుచేశారు. యూనియన్‌కి ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ప్రతి వ్యక్తి పి.వెంకటేశ్వరరావుని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను ప్రతి వ్యక్తి సాధించటానికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి మాట్లాడుతూ మన జిల్లాలో 52 శాఖలలో యుటియఫ్ ఉంది. దీనికి కారణం పి.వెంకటేశ్వర రావు లాంటి నాయకులు కృషేనని తెలియజేసినారు. జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ వెంకటేశ్వరరావు విలువలు కలిగిన వ్యక్తి అని ఉపాధ్యాయుల సమస్యల మీద రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కృష్ణా జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు జి.పాల్‌బాబురావు మాట్లాడుతూ సంఘం స్థాపించిన మొదటి సంవత్సరం మైలవరంలో శిక్షణ తరగతులు నిర్వహించారని ఆ శిక్షణ తరగతులకి వెంకటేశ్వరరావు హాజరై ఉపాధ్యాయులకు మంచి విషయాలు బోధించటం జరిగిందని ఆయనలో గల పరిచయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీనియర్ నాయకులు పి.వెంకటేశ్వరరెడ్డి వెంకటేశ్వరరావు సేవలను గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మైలవరం, జి.కొండూరు మండల శాఖల ప్రధానకార్యదర్శులు పి.రవిబాబు, యు.రాంబాబు మరియు టి.శ్రీనివాసరావు, జి.సూర్యకుమారి, కె.శంకరరావు, బి.పవన్, ఎ.శ్రీను, బి.బాలాజీ, జి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, బి.జ్ఞాన ప్రకాశరావు, ఎం.ఆర్.కె. మోహన్‌రావు, ఎం.శ్రీలక్ష్మి, పి.వసుధ, డి.వెంకటలక్ష్మి, ఎస్.కె.జబిత, ఎ.విజయలక్ష్మి, కె.వరలక్ష్మి, ఎం.విశాల తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**కర్నూలు జిల్లా**

### సర్వీస్ పుస్తకాలు అప్‌డేట్ చేయాలి




**ప్యాపిలి :** కర్నూల్ జిల్లా ప్యాపిలి మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలు అప్‌డేట్ చేయాలని యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ప్యాపిలి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. బయోమెట్రిక్ విధానం వచ్చినప్పటి నుండి AP Tels app లో సెలవులు ఎంటర్ చేయాల్సి ఉన్నందున ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల యొక్క సెలవులు గుర్తించి సర్వీసు పుస్తకాలలో అప్డేట్ చేసి DDO LOGINలో సెలవులు ఎంటర్ చేయాలని విన్నవించారు.

వినతి పత్రం ఇచ్చిన వారిలో యుటియఫ్ మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్,శ్రీధర్ రాజు,జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ,మధు,మోహన్,సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### పిఆర్‌సి ఫిట్‌మెంట్ 68% ఉండాలి
### ఇంటీరియమ్ రిలీఫ్ 34% ఇవ్వాలి




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 01.07.2018 నాటి డిఏ, 68% ఫిట్‌మెంట్‌తో కలిపి వేతన సవరణ చేయుటకు యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన ప్రతిపాదనలను నవంబర్ 29న 11వ వేతన సవరణ సంఘం కమీషనర్ అశుతోష్ మిశ్రాకు సమర్పించడమైంది.

ఫిట్‌మెంట్ 68% 01.07.2018 నుండి నూతన వేతన స్కేళ్లు అమలు అమలు చేయాలి. కనీస వేతనము రూ.26,000/-లు, గరిష్ట వేతనము రూ.2,56,650/-లు తదితర ప్రతిపాదనలు సమర్పించడమైనది. పిఆర్‌సి కమీషన్ వారికి ప్రతిపాదనలు సమర్పించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్, గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



అనంతపురం జిల్లాలో మోడల్ స్కూల్స్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ మరియు ఇతర మోడల్ స్కూల్ ఉపాధ్యాయులతో కలిసి డిఇఓ జనార్ధనాచార్యులకి వినతి పత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జీతాలు తీసుకోలేదని, ప్రిన్సిపాల్స్ సరిగా బిల్స్ పంపడము లేదని, సిఎఫ్ఎంఎస్ ప్రాబ్లమ్స్ అని జీతాలు ఇవ్వడము లేదని అలాగే ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేదని, సర్వీస్ రెగ్యులరైజ్ చేయలేదని పిడిల సమస్య గత 6 నెలలుగా వుందని, ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రధానకార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ ఒక నెల జీతము రాకపోతేనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటామని మరి నాలుగు నెలల జీతము రాకపోతే ఎలా అని, అన్ని జిల్లాలలో మరి జీతాలు తీసుకున్నారని, ఈ జిల్లాలో అన్నింటిలో సమస్యలు అలాగే వున్నాయని వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి స్పందిస్తూ సిఎఫ్ఎంఎస్‌లో బిల్లులు ప్రిన్సిపాల్స్ తప్పులు చేసినందువల్ల ఈ సమస్య వచ్చిందని, ఎస్‌టిఓ పిలిపించి వెంటనే సమావేశాన్ని ఏర్పాటుచేసి సందేహాల నివృత్తి చేపిస్తానని, అలాగే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీతో మాట్లాడి పిడిల ఔట్ సోర్సింగ్ వారి జీతాలు చెల్లిస్తామని, మీ సమస్యలు వెంటనే పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు.

### పి.బి.ముత్తారావు వర్ధంతి సభ

**పెదపూడి :** నవంబర్ 29న తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండల శాఖ పి.బి.ముత్తారావు వర్ధంతి సభ ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యవక్తగా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు పాల్గొని ప్రసంగించారు. ముత్తారావు సైకిల్ మీద తిరిగి ఆ రోజుల్లో రాజమండ్రి, జగ్గంపేట, ప్రత్తిపాడు, శంఖవరం, తుని తాలూకాలలో యుటియఫ్ తాలూకా శాఖలు ఏర్పాటు చేశారు అని తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ అభివృద్ధికి మరణించేవరకు శ్రమించారు అని ప్రసాదరావు తెలిపారు. కార్యకర్తలు ఇళ్ళను సందర్శించి వారి మంచి చెడులు అడిగి తెలుసుకునే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ శ్రీరాములు, రమణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

## జిల్లాల ప్రధాన బాధ్యులు

| క్రం. సం. | జిల్లా | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధానకార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | ఎ.భాస్కరరావు | పి.అప్పారావు | బి.ధనలక్ష్మి | ఎల్.బాబురావు | రెడ్డి మోహన్‌రావు | బి.శ్రీరామమూర్తి |
| 2. | విజయనగరం | ఎ.సత్యశ్రీనివాస్ | జె.ఆర్.సి.పట్నాయక్ | పి.మధుసూదనరావు | పి.పార్వతి | ఎస్.మురళీమోహన్ | J.A.V.R.K.ఈశ్వరరావు |
| 3. | విశాఖపట్నం | | ఎం.డి.జాకీర్ అలి | బి.రాంబాబు | వి.శ్రీలక్ష్మి | జి.చిన్నబ్బాయి | ఎస్.పద్మ |
| 4. | తూర్పుగోదావరి | సిహెచ్.వి.రమణ | డి.వి.రాఘవులు | ఎం.విజయగౌరి | T.V.G.G.R.R.చక్రవర్తి | టి.కామేశ్వరరావు | పి.వెంకటేశ్వరరావు |
| 5. | పశ్చిమగోదావరి | ఎం.వి.శ్యామ్‌బాబు | పి.జయకర్ | ఏ.కె.వి.రామభద్రం | కె.హరిప్రియ | బి.గోపీమూర్తి | జి.వి.సూరపరాజు |
| 6. | కృష్ణా | డి.శ్రీనివాసరెడ్డి | జె.లెనిన్‌బాబు | కె.భగీరధి | టి.సీతారామయ్య | S.P.మనోహర్‌కుమార్ | ఎం.వరప్రసాద్ |
| 7. | గుంటూరు | కె.శ్రీనివాసరెడ్డి | ఎం.డి.గౌస్ | జి.విజయసారధి | బి.ఆదిలక్ష్మి | కె.ఎన్.మల్లేశ్వరరావు | ఎన్.వి.జగదీష్‌కుమార్ |
| 8. | ప్రకాశం | డి.వీరాంజనేయులు | ఎస్.రవి | జె.కేశవరాజు | పి.రాజసులోచన | ఓ.వి.వీరారెడ్డి | కె.లక్ష్మినారాయణ |
| 9. | నెల్లూరు | జి.జె.రాజశేఖర్ | ఎం.మస్తానయ్య | ఎం.సి.అచ్చయ్య | ఎ.విజయకుమారి | ఎన్.నవకోటేశ్వరరావు | వి.వి.శేషులు |
| 10. | చిత్తూరు | జి.రాధకృష్ణ | కె.ముత్యాలరెడ్డి | ఎన్.రవిప్రకాష్ | డి.నిర్మల | జి.వి.రమణ | పి.రమేష్‌నాయుడు |
| 12. | కడప | ఎస్.ఓబుల్‌రెడ్డి | ఎస్.వి.సుబ్బరాజు | బి.హరిప్రసాద్ | డి.రూత్‌ఆరోగ్యమేరి | షేక్ జాబీర్ | డి.కృష్ణారెడ్డి |
| 11. | కర్నూలు | ఎ.ఎం.డి.రఫిక్ | జె.యల్లప్ప | ఎన్.నాగమణి | ఎస్.ఎం.జయరాజు | జె.సుధాకర్ | జి.హేమంత్‌కుమార్ |
| 13. | అనంతపురం | ఎస్.జయచంద్రారెడ్డి | ఎం.సుధాకర్ | వి.గోవిందరాజులు | ఎన్.సరళ | ఎస్.వి.వి.రమణయ్య | వై.సాయినాధ్‌బాబు |

## వివిధ ప్రభుత్వ శాఖల శాశ్వత ఇ-మెయిల్స్

| Sl. No | Secretariat Department / Authority | Official Email address |
|---|---|---|
| 1 | Agriculture & Cooperation | tappal-agc01@ap.gov.in |
| 2 | Animal Husbandry, Dairy Development & Fisheries | tappal-ahf01@ap.gov.in |
| 3 | Backward Classes Welfare | tappal-bcw01@ap.gov.in |
| 4 | Chief Electoral Officer | ceo_andhrapradesh@eci.gov.in |
| 5 | Chief Ministers | cmap@ap.gov.in |
| 6 | Chief Secretary | cs@ap.gov.in |
| 7 | Consumer Affairs, Food & Civil Supplies | tappal-fcs01@ap.gov.in |
| 8 | Disaster Management | tappal-rdm01@ap.gov.in |
| 9 | Energy, Infrastructure & Investment | tappal-ene01@ap.gov.in |
| 10 | Environment, Forests, Science & Technology | tappal-efs01@ap.gov.in |
| 11 | Finance | tappal-fin01@ap.gov.in |
| 12 | General Administration | tappal-gad01@ap.gov.in |
| 13 | Governor | governor.ap@nic.in |
| 14 | Health, Medical and Family Welfare | tappal-hmf01@ap.gov.in |
| 15 | Home | tappal-hom01@ap.gov.in |
| 16 | Housing | tappal-hou01@ap.gov.in |
| 17 | Human Resources - Higher | tappal-ehe01@ap.gov.in |
| 18 | Human Resources - School | tappal-ese01@ap.gov.in |
| 19 | Industries & Commerce | tappal-inc01@ap.gov.in |
| 20 | Information Technology, Electronics & Communications | tappal-itc01@ap.gov.in |
| 21 | Labour, Employment, Training & Factories | tappal-lae01@ap.gov.in |
| 22 | Law | tappal-law01@ap.gov.in |
| 23 | Legislature | tappal-leg01@ap.gov.in |
| 24 | Minorities Welfare | tappal-mnw01@ap.gov.in |
| 25 | Municipal Administration & Urban Development | tappal-mau01@ap.gov.in |
| 26 | Panchayat Raj & Rural Development | tappal-prr01@ap.gov.in |
| 27 | Planning | tappal-plg01@ap.gov.in |
| 28 | Public Enterprises | tappal-pbe01@ap.gov.in |
| 29 | Real Time Governance | tappal-rtg01@ap.gov.in |
| 30 | Revenue | tappal-rev01@ap.gov.in |
| 31 | Skill Development, Entrepreneurship Innovation | tappal-sei01@ap.gov.in |
| 32 | Social Welfare | tappal-sow01@ap.gov.in |
| 33 | Transport, Roads & Buildings | tappal-trb01@ap.gov.in |
| 34 | Water Resources | tappal-icd01@ap.gov.in |
| 35 | Women, Children, Disabled & Senior | tappal-wdc01@ap.gov.in |
| 36 | Youth Advancement, Tourism & | tappal-ytc01@ap.gov.in |

## ప్రభుత్వ ఉత్తర్వులు

1. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎల్‌టిసి వర్తింపు
   **ఆర్‌సి నం.11021/168/2018-జె సెక్షన్ మున్సిపల్ తేది. 12.11.2018**
2. 01.04.2018 నుండి ఎస్ఎల్ఓ / ఫ్లైలీఫ్ నిర్వహించాలి
   **సర్క్యు.మెమో నం. హెచ్5/7668/2015 డిటిఏ; తేది.22.11.2018**
3. సిపిఎస్‌పై సమీక్షకు కమిటీ నియామకం
   **జిఓ ఎంఎస్ నం.179 ఆర్థిక; తేది.29.11.2018**
4. ఇన్‌చార్జ్ / ఎఫ్ఏసి డివై ఇఓలుగా ఎంఇఓ/హెచ్ఎంల నియామకం రద్దు
   **ఆర్‌సి నం. ESE02-12021/112/2018-EST2-CSE, తేది.27.11.2018**
5. తెలంగాణా ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ సెలవు
   **సర్క్యు.మెమో నం.260/పోల్ బి/ఏ2/2018 జిఏడి; తేది. 28.11.2018**
6. ప్రతి రెవెన్యు డివిజన్‌కి ఒక స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీ ఏర్పాటు
   **ఆర్‌సి నం.830/ఏ&ఐ/2017 సిఎస్ఇ; తేది.30.11.2018**
7. ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులలో ప్రక్క మండల ఎంఇఓలకే ఎఫ్ఏసి బాధ్యతలు ఇవ్వాలి
   **ఆర్‌సి నం.999/ESTT-2-1/2014 సిఎస్ఇ; తేది.7.12.2018**
8. డిఎస్‌సి 2008 హామీపత్రాల టీచర్ల వేతన సవరణపై వివరణ ఉత్తర్వులు
   **మెమో నం.350684/సర్వీసెస్-2/ఏ1/2016 విద్య; తేది.11.12.2018**
9. వివిధ ప్రభుత్వ శాఖలకు శాశ్వత ఇ-మెయిల్ అడ్రసులు
   **జిఓ ఎంఎస్ నం.154 జిఏడి; తేది.12.12.2018**

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం